ప్రజాశక్తి

మంగళవారం 20 ఫిబ్రవరి 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రులు, కలెక్టర్, ఎమ్మెల్యే

22 వేల మందికి

ఇళ్ల పట్టాలివ్వడం గొప్ప కార్యక్రమం

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాగార్జున
- 23న ఒంగోలు రానున్న సిఎం
- ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగర పరిధిలో అర్హులైన పేదలకు 22 వేల మందికి ఇళ్ల పట్టాల పంపిణీ గొప్ప కార్యక్రమమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా అర్హులైన పేదలకు ఒంగోలు నగరంలోని మల్లేశ్వర పురం, అగ్రహారం, వెంగముక్కలపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న జగనన్న టౌన్ షిప్ లలో ఇళ్ల పట్టాల పంపిణీకి ఈ నెల 23న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రానున్న నేపథ్యంలో అగ్రహారం వద్ద చేపడుతున్న ఏర్పాట్లను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, ఒంగోలు ఎమ్మెల్యే శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి, కార్యక్రమం కో ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్‌తో కలసి పరిశీలించి, అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ▶ 2లో

పాడి బీమా..ఏదీ ధీమా.?

- ప్రీమియం భారం.. నిర్వహణ ఘోరం
- పశుపోషకులకు రూ.7 కోట్ల బకాయిలు పెండింగ్..

మృతిచెందిన పాడి గేదె (ఫైల్)

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పాడి రైతుల సంక్షేమాన్ని ప్రభుత్వం గాలికి వదిలేస్తోంది. ముఖ్యంగా రైతులకు వెన్నుదన్నుగా ఉండే పశు నష్టపరిహార పథకాన్ని రద్దుచేసి ప్రీమియం భారాన్ని వారి నెత్తిన పెట్టింది. పోనీ ఈ పథకాన్ని అయినా సమర్థంగా నిర్వహిస్తున్నారంటే ప్రారంభించిన నెల రోజులనే నిలిపేసి పాడి రైతుకు బీమా ధీమా లేకుండా చేశారు. ప్రీమియం చెల్లిస్తున్నా పథకాన్ని కొనసాగించలేకపోతున్నారని విమర్శలు వ్యక్తమవ్వడంతో మరలా ఇటీవల బీమా పథకాన్ని పట్టాలెక్కించారు. దీనిపై అవగాహన లేక కొందరు, రుసుములు భారం భరించలేక మరికొందరు బీమా ప్రయోజనాలను పొందలేకపోతున్నారు.

వైఎస్సార్ పశు బీమా పథకాన్ని గతేడాది జూన్‌లో అమల్లోకి తెచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 80 శాతం, లబ్ధిదారులైన పాడి రైతులు, గొర్రెల పెంపకందారులు 20 శాతం ప్రీమియం చెల్లించేలా నిర్ణయించారు. అయితే రైతులు తమ వాటా ధనం చెల్లిస్తున్నా, ప్రభుత్వం తన వాటా ధనం బడ్జెట్ విడుదల చేయకపోవడంతో పథకం అమల్లోకి వచ్చిన నెల రోజులకే నిలిచిపోయింది. రైతులు, గొర్రెల, మేకల పెంపకందారుల సంఘాలు పలుమార్లు ఫిర్యాదులు చేసినా బీమా పథకాన్ని పట్టించుకోకుండా వదిలేశారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ఈ ఏడాది జనవరి మొదటి వారంలో ప్రభుత్వం బడ్జెట్ కొంత విడుదల చేసి ఆ మేరకు బీమా పథకాన్ని కొనసాగించాలని పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించింది. ఇన్నాళ్లు ఆగిపోయిన ఈ పథకాన్ని పట్టాలెక్కించే పనిలో సంబంధిత అధికారులు నిమగ్నమయ్యారు.

ప్రీమియం భారమే..

జిల్లాలో తెల్ల పశువులు 56,332, నల్ల పశువులు 6,71,812, గొర్రెలు 15,67,122, మేకలు 4,17,589 ఉన్నాయి. దారిద్రరేఖకు దిగువనున్న రైతులు తమ ఆవు, గేదెలకు మూడేళ్లకు సంబంధించి రూ.192 నుంచి రూ.384 వరకు ప్రీమియం చెల్లించాలి. దారిద్రరేఖకు ఎగువనున్న రైతులు రూ.480 నుంచి రూ.960 వరకు చెల్లించాల్సి ఉంది. ఈ ప్రీమియంలో ప్రభుత్వ రాయితీ 50 నుంచి 80 శాతం పోను రైతులు 20 నుంచి 50 శాతం వరకు సన్నకారు, పెద్ద రైతులు భరించాలి. గొర్రెలు, మేకలు, పందులకు ఒక సంవత్సరానికి ప్రీమియం ఒకదానికి రూ.36, రెండేళ్లకు రూ.54, మూడేళ్లకు రూ.75 చొప్పున చెల్లించాల్సి ఉంది. కాగా ఇలా బీమా చెల్లించి పశువులు చనిపోయిన 137 మంది రైతులకు కొత్తగా రూ. 11 లక్షల 80 వేలు బకాయిలు రావాల్సి ఉంది.

పాత బకాయిలు రూ.ఏడు కోట్లు..

ఇదివరకు అమలు చేసిన పశు నష్టపరిహార పథకంలో కొంతమంది బాధిత రైతులకు రెండేళ్లుగా పరిహారం ▶ 2లో

ఎస్ఎస్‌సి పరీక్షలను

సమర్థవంతంగా నిర్వహించాలి

- మాస్ కాపీయింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎస్ఎస్‌సి పరీక్షలను అధికారులు అత్యంత పకడ్బందీతో సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. ఎస్ఎస్‌సి పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖ అధికారులతో స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలలో మాస్ కాపీయింగ్ జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు ఉదయం తొమ్మిదిన్నర నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు జరుగుతాయన్నారు. 9,781 మంది బాలురు, 9,129 మంది బాలికలు పరీక్షలకు సిద్ధమవుతున్నారన్నారు. మొత్తంగా జిల్లా నుంచి 18,910 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. ఇందుకోసం జిల్లాలో 108 పరీక్షా కేంద్రాలను ఎంపిక చేశామన్నారు. పదో తరగతి ప్రశ్నాపత్రాలను భద్రపరచడానికి 29 పోలీస్ స్టేషన్లలో స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేశామన్నారు. 108 మందిని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపర్ ఇంటెండెంట్‌లు, మరో 108 మంది ఆయాశాఖల అధికారులు, 29 మంది కస్టోడియన్స్, 10 మంది రూట్ ఆఫీసర్లు, మరో పదిమంది అసిస్టెంట్ రూట్ ఆఫీసర్లను నియమించామన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ఎస్ఎస్‌సి పరీక్షల ప్రశ్న పత్రాలకు కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని కలెక్టర్ రంజిత్‌బాషా చెప్పారు. ఫ్లయింగ్ స్క్వాడ్ కోసం ఆరు బందాలను, 1,064 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. 216 మంది పోలీస్ సిబ్బందిని, 216 మంది ఏఎన్ఎంలను నియమించగా, 22వ తేదీన ఓరియంటేషన్ నిర్వహించాలన్నారు. బాపట్ల హైస్కూల్లో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేయాలని, పోలీసు బందోబస్తు కోసం అవసరమైన పోలీసులను నియమించాలన్నారు. పరీక్షల సమయంలో కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, జిరాక్స్ సెంటర్లను మూత వేయించాలన్నారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షల సమయానికి అనుగుణంగా ఆర్టీసీ బస్సులు సకాలంలో నడపాలన్నారు.

స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఒకేషనల్ ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి నెల 18 నుంచి 30వ తేదీ వరకు జరుగుతాయని కలెక్టర్ చెప్పారు. మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. రెగ్యులర్ విద్యార్థులు 1,010 మంది కాగా, సప్లమెంటరీ విద్యార్థులు 194 మంది, మరో పది మంది పిహెచ్‌సి విద్యార్థులు పరీక్షలకు అర్హులన్నారు. మొత్తం 1,204 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. ఎంపిక చేసిన ఆరు పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. 50 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడ కుండా అధికారులు ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ పి.మహేష్, జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణ, డిపిఓ రవికుమార్, ఇంటర్మీడియట్ ఆర్ ఐ ఓ పి.యర్రయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఎస్.విజయమ్మ, ఆర్టీసీ ఆర్ఎం వి కష్ణారెడ్డి, కలెక్టరేట్ ఏవో కష్ణకాంత్, అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సిఎం జగన్‌తో జంకె వెంకటరెడ్డి

సిఎం జగన్‌ను కలిసిన జంకె

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఏపిఐఐసి చైర్మన్‌గా సోమవారం మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన జంకె వెంకటరెడ్డి.. అనంతరం సిఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట ఒంగోలు పార్లమెంట్ ఇన్‌ఛార్జి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు తదితరులు ఉన్నారు.

జంకెకు బాలినేని శుభాకాంక్షలు

మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన బాలినేని శ్రీనివాసరెడ్డికి జంకె వెంకటరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

జంకెకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న బాలినేని

ర్యాలీనిప్రారంభిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

హెల్మెట్ ధారణతో ప్రాణాలకు రక్షణ 8లో

ఇళ్ల పట్టాలివ్వడం గొప్ప కార్యక్రమం

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మాట్లాడుతూ జిల్లాలో, ఒంగోలు నగరంలో గానీ గతంలో ఇంత పెద్దఎత్తున ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరగలేదన్నారు. పేద ప్రజలకు ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేపట్టిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందని అన్నారు. ఈ నెల 23న పట్టాల పంపిణీ జరుగుతుందన్నారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ఒంగోలు నియోజకవర్గ పరిధిలో శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో సిఎం చేతుల మీదుగా సుమారు 22 వేల మందికి ఈ నెల 23వ తేదీన చేపడుతున్న ఇళ్ల పట్టాల కార్యక్రమం రాష్ట్రంలోనే అతిపెద్ద కార్యక్రమమన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతం అర్బన్ డెవలపమెంట్ టౌన్ గా ఏర్పాటు చేయడంతో పాటు అన్ని మౌలిక సదుపాయాలను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ నవరత్నాలు – పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరులో ఒంగోలులోని అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ కోసం మల్లేశ్వరపురం అగ్రహారం, వెంగముక్కపాలెం గ్రామాల్లో సుమారు 536 ఎకరాలు భూసేకరణ చేపట్టి సుమారు 22 వేల మందికి పట్టాల పంపిణీ జరుగుతుందన్నారు. ఈ పట్టాల పంపిణీ కార్యక్రమం అత్యంత పారదర్శకంగా చేపట్టడంతో పాటు నగరంలోని 70 సచివాలయాల పరిధిలో కన్వేయన్స్ డీడ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ త్వరగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాడి బీమా.. ఏదీ ధీమా.?

(మొదటిపేజీ తరువాయి)

అందలేదు. ఉమ్మడి ప్రకాశం జిల్లా మొత్తంగా సుమారు రూ.ఏడు కోట్ల వరకు రైతులకు పరిహారం చెల్లించాల్సి ఉంది. వీటికి సంబంధించిన వివరాలన్నీ ఖజానా శాఖకు పంపించి రెండేళ్లుగా నిరీక్షిస్తున్నారు. ఇంతలో ఆ పథకాన్ని రద్దుచేసి ప్రీమియంతో కూడిన కొత్త పథకాన్ని తీసుకువచ్చారు. దీంతో పాత బకాయిలు చెల్లిస్తారా.? లేదా.? అనే అనుమానం బాధిత రైతుల్లో వ్యక్తమవుతోంది. టిడిపి హయాంలో రైతులు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేకుండానే బీమా పథకాన్ని అమలు చేశారు. ముర్రా జాతి, గ్రేడెడ్ గేదెలకు రూ.30 వేలు, నాటు గేదెకు రూ.15 వేల చొప్పున నష్ట పరిహారం అందించేవారు. ఒక్కో రైతు ఏడాదికి కనీసం అయిదు పశువులకు సంబంధించి పరిహారం పొందే అవకాశం ఉండేది. ఇప్పుడా ఆ ధీమా రైతుల్లో కనిపించడం లేదు. ఈ విషయమై పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి బేబిరాణిని వివరణ కోరగా బీమా పథకం ప్రస్తుతం అమలులో ఉందని, ప్రభుత్వ బడ్జెట్ కూడా విడుదల చేసినట్లు చెప్పారు.

పరిహారం అందలేదు: దేశావత్ వెంకటేశ్వర్లు నాయక్, రైతు, పిల్లికుంట తండా

రెండున్నరేళ్ల క్రితం ఐదు మేకలు చనిపోయాయి. రూ.50 వేల దాకా నష్టం వాటిల్లింది. విషయాన్ని పశు సంవర్ధక శాఖ అధికారులకు తెలియజేశాం. ప్రభుత్వం నుంచి పరిహారం అందుతుందని చెప్పారు. ఇప్పటి వరకు పరిహారం అందలేదు. అధికారులను కలిస్తే వచ్చినప్పుడు తీసుకోవాలని సమాధానం చెబుతున్నారు.

ఆవు చనిపోయినా పరిహారం అందలేదు నాగుల లింగమ్మ, రైతు, మిల్లంపల్లి

రూ.60 వేలు విలువ చేసే ఆవు మృతిచెందింది. విషయం అధికారులకు తెలియజేశాం. అయినా ప్రభుత్వం నుంచి సాయం అందలేదు. సాయం అందకపోవడంతో అప్పుల పాలు కావాల్సి వచ్చింది.

పరిహారం అందించాలి: దుగ్గెంపూడి తిరుపతిరెడి, రైతు సంఘం డివిజన్ కార్యదర్శి

గత ప్రభుత్వంలో ఎలాంటి ప్రీమియం చెల్లించకుండానే చనిపోయిన పశువులకు బీమా సౌకర్యం కల్పించారు. అప్పట్లో చాలా మంది రైతులకు బీమా పరిహారం రావాల్సి ఉంది. ఆ పథకాన్ని నిలిపివేయడంతో బీమా నగదు వస్తుందో, రాదోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన పశు యజమానులకు రావాల్సిన బీమా నగదును చెల్లించాలి.

మహారాజశ్రీ ఒంగోలు 8 వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

యం.వి.ఓ.పి నెం. 95/2020

ఇన్

ఐ.ఎ.నెం.369/23

దూదిపల్లి వెంకట పూర్ణచంద్రరావు .. పిటిషనర్లు

వర్సెస్

ఆర్.సుధ వగైరా ... రెస్పాండెంట్లు

To

R1)ఆర్ సుధ S/o వెంకటరామయ్య, లారీ డ్రైవర్, వెంకటేశ్వర నగర్, 1 వ లైన్ లాయర్ పేట , ఒంగోలు

మీకు పై నెంబర్ న పిటిషనర్లు కోర్టు వారి ఉత్తర్వుల మేరకు నోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ తీసుకొనక కాలాయాపన చేయుచుండుట చేత మీకు పేపర్ పబ్లికేషన్ నోటీసు జారీ చేయించులాగు ది 29-02-2024 తెదీకి వాయిదా వేసినారు కావున పైతేదిన పై కోర్టు వారి ఎదుట ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల తెలుపుకొనవలెను లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

కొమ్మనబోయిన పిచ్చయ్య

అడ్వకేట్

గోల్డెన్ టవర్స్, ఒంగోలు

మహారాజశ్రీ ఒంగోలు 8 వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

యం.వి.ఓ.పి.నెం.96/2020

ఇన్

ఐ.ఎ.నెం.370/23

దూదిపల్లి వెంకట పూర్ణచంద్రరావు .. పిటిషనర్లు

వర్సెస్

ఆర్.సుధ వగైరా ... రెస్పాండెంట్లు

To

R1)ఆర్ సుధ S/o వెంకటరామయ్య, లారీ డ్రైవర్, వెంకటేశ్వర నగర్, 1వలైన్,లాయర్ పేట,ఒంగోలు

మీకు పై నెంబర్‌న ఎన్ని పర్యాయములు పిటిషనర్లు కోర్టు వారి ఉత్తర్వులు మేరకు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలాయాపన చేయుచుండుట చేత మీకు పేపర్ పబ్లికేషన్ నోటీసు జారీ చేయించులాగు ది :29-02-2024 తెదీకి వాయిదా వేసినారు కావున పైతేదిన పై కోర్టు వారి ఎదుట ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల తెలుపుకొనవలెను లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

కొమ్మనబోయిన పిచ్చయ్య

అడ్వకేట్

గోల్డెన్ టవర్స్, ఒంగోలు

ఎయిడ్స్ నివారణపై ప్రదర్శన

ప్రజాశక్తి-పొదిలి: పొదిలి చిన్న బస్టాండ్ సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు గ్రాండ్ సంస్థ వారి ఆధ్వర్యంలో విశ్వేశ్వర కళాజాతా శివ ప్రసాద్ బృందం వారిచే ఎయిడ్స్‌పై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ప్రతి లైంగిక సంబంధం లో కండోమ్ వాడాల్సిన ప్రాముఖ్యత, సుఖ వ్యాధుల గురించి నాటక రూపంలో ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ ప్రాజెక్ట్ మేనే జర్ కోటేశ్వరరావు, గాంధీ సిబ్బంది పాల్గొన్నారు.

అప్పీలు నోటీసు

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

సి.ఎమ్.ఎ.నెం.1/2022

శిరిమెల్ల ఆంజనేయులు మరియు ఇతరులు ....అప్పెలంట్లు/వాదులు

వర్సెస్

ఆవుల అంకిరెడ్డి మరియు ఇతరులు .... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు

2వ రెస్పాండెంట్:

మేడగం వెంకటేశ్వరరెడ్డి, తండ్రి నారాయణ ఆర్/ఓ కొత్త రెడ్డిపాలెం గ్రామం, దరిశి మండలం, ప్రకాశం జిల్లా.

3వ రెస్పాండెంట్:

కొమ్మిరెడ్డి సుబ్బరామిరెడ్డి, తండ్రి చిర్రా రెడ్డి ఆర్/ఓ కొత్త రెడ్డిపాలెం గ్రామం, దర్శి మండలం ప్రకాశం జిల్లా.

పై నెంబరు C.M.A.ని అప్పిలెంట్లు పై కోర్టులో దాఖలు చేయగా మీ నోటీస్ నిమిత్తం 23-02-2024 తేదీకి వాయిదా వేయబడినది. కావున మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని పై తేదీన ఉదయం 10.30ని.లకు పై కోర్టు ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది: 23.02.2024

ఇట్లు

గడ్డి శ్రీనివాసులు,

అప్పిలెంట్ల తరపు న్యాయవాది,

దరిశి, ప్రకాశం జిల్లా.

సెల్ : 9441125875

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో.

E .P 33/23

F.D.I.A.713/15

in

O.S : 55/14

Between:-

మెంతుల మస్తాన్ బి ....పిటిషనర్ / డి.హెచ్.ఆర్

V/s

మెంతుల హైదర్ వలి (died) వగైరాలు .....రెస్పోండెంట్స్/ జె.డి.ఆర్.

To

R3) మెంతుల షంషున్ బి. W/o హైదర్ వలి

R4) మెంతుల ఖాదర్ భాష S/o హైదర్‌వలి

R5) మెంతుల మహమ్మద్ S/o హైదర్ వలి

R6) షేక్ కరీమూన్ బి D/o హైదర్ వలి

అందరూ R/o కాష్టాలపురం, మసీద్‌వద్ద, ఈపూరుపాలెం గ్రామం, చీరాల మండలం, బాపట్ల జిల్లా

పై కోర్ట్ నందు పిటిషనరు షెడ్యూల్ ఆస్తులు స్వాదీనం నిమిత్తం, మీ పై దాఖలు చేయగా, సదరు పిటిషన్ నందు మీ హాజరు నిమిత్తం వాయిదా ది.11-03-2024. కావున మీరు పైకోర్ట్‌వారి యెదుట వాయిదా తేదీ.11-03-2024 న ఉదయం గం. 10.30 ని.కు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున వ్యవహారం తీర్మానం చేయబడునని, ఇందుమూలంగా తెలియ చేయుటమైనది.

వాయిదా తేదీ : 11-03-2024.

పర్చూరు

తేదీ :11-02-2024.

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

పోతిని సురేంద్ర.

దగ్గుబాటి రాఘవయ్య చౌదరి.

పిటిషనర్ తరపు అడ్వొకెట్స్,

పర్చూరు

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన SMFG India Home Finance Co Ltd., (formally Fullerton India Home Finance Co. Ltd.,), Guntur వారి సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ వద్దకు ప్రకాశంజిల్లా, చీరాల సబ్ డిస్ట్రిక్, చీరాల, ఉడ్‌నగర్ నివాసం కాపురస్తులు షేక్ మహమ్మద్ రఫీ తండ్రి : షేక్ తంగెళ్ళ సాహెబ్ గారు దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తికి ది. 18-07-2014 పార్టీషన్ డీడ్ నెం. 3165/2014 చీరాల ఎస్ఆర్ఓ ద్వారా పొంది సర్వహక్కులతో అనుభవిస్తున్న ఆస్తిని తనఖా వుంచి రుణం కొరకు నా క్లయింట్‌ని సంప్రదించి వున్నారు. సదరు ఆస్తికి చెందిన ఒరిజినల్ లింక్ గిఫ్ట్ దస్తావేజులు ది.2-6-1969 గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1384/1969 చీరాలెస్ఆర్ఓ పోయినవి. సదరు విషయమై చీరాల వన్‌టౌన్ పోలీస్ వారికి ఫిర్యాదు చేసి వారి వద్ద నుండి 20-1-2024 నాన్ ట్రేసబుల్ సర్టిఫికేట్ No. MLDO 12400392530గా పొంది వున్నామని చెప్పి అట్టి ఆస్తికి నా క్లయింట్ రుణము కొరకు సంప్రదించి ఈ దిగువ సదరు షెడ్యూలు ఆస్తిపై గాని, పోయిన దస్తావేజులపై గాని, పొందబోవు రుణముపై గాని ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరములు, క్లయిమ్‌లు, సెక్యూరిటీలు, హక్కులు వున్నచో 7 రోజుల లోపు వ్రాతపూర్వకంగా ఈ అడ్రస్‌కు తెలియజేయవలెనని గడువులోపల ఎటువంటి క్లెయిమ్‌లు తెలియజేయనిచో నిష్పేచి ఆస్తిగా పరిగణించబడునని మరియు గడువు అనంతరం వచ్చు ఆక్షేపణలు, వగైరాలు నా క్లయింట్ హక్కులను బైండు చేయజాలవు.

షెడ్యూలు : ప్రకాశంజిల్లా, చీరాల సబ్ డి., చీరాల మున్సిపల్ ఏరియా, ఓల్డ్ మున్సిపల్ వార్డు నెం. 6, మున్సిపల్ వార్డు22, టౌన్ సర్వే నెం. 6, బ్లాక్ నెం.8, టౌన్ సర్వే నెం. 365, డి.నెం. 276/3, డోర్ నెం. 22-12-22, ఎసెస్‌మెంట్ నెం. 1032009990, ఉడ్‌నగర్ ఎక్స్టెంట్ 146 Sq.Yards ఆర్‌సిసి డాబా హద్దులు

ఉత్తరం: సయ్యద్ హుస్సేన్ సాహెబ్ గారు విక్రయించిన ఆస్తి హద్దు అ. 43.03 లు

తూర్పు : ఈ ఆస్తి ప్రహరీగోడ వెంబడి బజారు హద్దు అ. 32.00లు

దక్షిణం : ఈ ఆస్తి ప్రహరీగోడ వెంబడి కాటి మోజెస్ గారి ఆస్తి హద్దు అ. 42.00లు

పడమర : ఈ ఆస్తి ప్రహరీగోడ వెంబడి దోనె లూథల్ గారి ఆస్తి హద్దు అ. 30.00లు

శ్రవణ్ త్రిపురమల్లు, B.A., LL.M.

Advocate, D.No.22-11-69, Tripuramallu Complex, Thunuguntlavari Street, Lalapet, Guntur. Cell : 9032457497

మహారాజశ్రీ సీనియర్ సివిల్‌జడ్జి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ గారి కోర్టు యందు

OS NO. 227 / 2012

మధ్యన:

మహమ్మద్ నవాజ్ మరియు ఇంకొకరు... వాదులు

మరియు

సలీమా బేగం (Died) మరియు ఇతరులు ... ప్రతివాదులు

To

1) బొందిలి లక్ష్మి బాయి, భర్త లేట్ శంకర్ సింగ్, వయస్సు: 50 సంవత్సరాలు.

2) బొందిలి సునీత బాయి, తండ్రి లేట్ శంకర్ సింగ్, వయస్సు: 34 సంవత్సరాలు,

3) బొందిలి విక్రమ్ సింగ్, తండ్రి లేట్ శంకర్ సింగ్, వయస్సు 33 సంవత్సరాలు,

4) బొందిలి వీనా బాయి, తండ్రి లేట్ శంకర్ సింగ్, వయస్సు 31 సంవత్సరాలు

5) బొందిలి విషువర్ధన్ సింగ్, తండ్రి లేట్ శంకర్ సింగ్, వయస్సు 25 సంవత్సరాలు.

అందరి నివాసం ఇంటి నెం: 7-520A, నాగులపుట్ట స్ట్రీట్, మార్కాపురం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

... ప్రతి వాదుల నెం. 9 To 13

పైన తెలిపిన దావాలో మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ మీకు అందడం లేదు. కావున ఈ పత్రికాముఖంగా తెలియజేయునది ఏమనగా, ఈ ప్రకటనను సమను గా భావించి మీరు గాని, మీ తరపున మీ వకీలు గారి ద్వారా గానీ తేది: 06-03-2024 న ఉదయం 10-30 గంటలకు పైన తెలిపిన కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షంలో సదరు దావా కోర్టు వారిచే తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

స్థలం : మిర్యాలగూడ

19-02-2024

ఇట్లు

పి. రవీంద్రారెడ్డి

మోదాల మల్లేష్

అడ్వకేట్స్, మిర్యాలగూడ,

నల్లగొండ జిల్లా, తెలంగాణ.

IN SOLVENCY NOTICE

In The Court of The Principal Senior Civil Judge at : Bapatla.

I.P.No. 20 of 2023

Between

Kurra Venkata Rao ....Petitioner

Versus

1) Yadala Srinivasa Rao, son of not known, Hindu, aged about 55 years, Employee in Coco-Cola Company, resident of PedavadlapudU Village.

2) Veerla Vijaya Sekhar Rao, son of not known, Hindu, aged about 50 years, Employee in Coco-Cola Company, resident of Pedavadlapudu Village 3. Doddapu Prasad, son of not known, Hindu, aged about 45 years, Employee in Coco-Cola Company, resident of Pedavadlapudi Village

4) Mullapudi Ramesh, son of not known, Hindu aged about 45 years, Employee in Coco-Cola Company, resident of Pedavadlapudi Village

5) Kurra Nagaraju, son of Somulu, Hindu, aged about 40 years, Employee in Coco-Cola Company, resident of Pedavadlapudi Village.

6) Chinnam Srinivas, son of Bikshapati, Hindu, aged about 50 years, resident of Gurunanak Colony, Beside Aush Hospital, Vijayawada,

7) Nallamothu Srjunudu, son of Venkateswarlu, Hindu, aged about 60 years, resident of Tamyee Hotel, 100 feet Road, Auto Nagar, Vijayawada

8)Donthiboina Sivarama Krishnaiah, son of Kotaiah, Hindu, aged about 65 years, resident of Gokaraju Nalliboinavaripalem Village, Pittalavanipalem Mandal.

9)Vallu Narayana, son of Somulu, Hindu, aged about 60 years, resident of Gokaraju Nalliboinavaripalem Village, Pittalavanipalem Mandal,

10) Donthiboina Somaraju, son of Gopalrao, Hindu, aged about 55 years, resident of Yadavapalem, Alluru, Pittalavanipalem Mandal,

11)R. Rajesh, mother of Lakshmi Narayanamma, Hindu, aged about 37 years, resident of Ajit Singh Nagar, Vijayawada, Krishna District,

12) M. Rama Krishna, son of M.V. Rao, Hindu, aged about 40 years, resident of Near Ramalayam, Bhaskarraopeta, Krishnalanka, Vijayawada

13) Pittu Srinivasa Rao, son of not known, Hindu, aged about 50 years, Postmen, resident of Ajith Singh Nagar, Police Station Road, Payakapuram, Vijayawada, Krishna District.

14) Gundepu Veeraswamy, son of not known, Hindu., aged about 40 years, Postmen, resident of Ajit Singh Nagar, Vijayawada, Krishna District,

15)Thota Nageswara Rao, son of not known, Hindu, aged about 65 years, resident of Vadlamudi Sangam Dairy Road, Yadavapalem, Guntur District,

16)Kondameeda Nagaraju, son of not known, Hindu, aged about 50 years, resident of Yadava Kalyana Mandapam, Old Guntur, Guntur District,

17)Gangulu Ramesh, son of Venkata Subbaiah, Hindu, aged about 55 years, resident of Near Bus Stand, Nizampatnam Village, Bapatla District,

18)Pallapothu Balaramaiah, son of not known, Hindu, aged about 45 years, resident of Near Tirupatamma Temple, Ganganammapet, Tenali,

19) Danaboina Umamaheswara Rao, son of not known, Hindu, aged about 50 years, resident of C/o. Balaramaiah, Near Tirupatamma Temple, Ganganammapet, Tenali,

20) Golajapu Narayana Rao, son of not known, Hindu, aged about 55 years, resident of Raghavendra Binding Works, Vijayawada, Krishna District,

21)Kanamarlapudi Kanaka Durga, wife of Ramesh Babu, Hindu, aged about 45 years, Housewife, resident of Ajith Singh Nagar, Vijayawada, Krishna District,

22)Hanumantha Rao, son of not known, Hindu, aged about 60 years, resident of Kanuru, Kankipadu Mandal, Krishna District,

23)Official Receiver, District Court Compound, Guntur, Guntur District,

.... Respondents

పైన తెలిపిన పిటీషనర్ రెస్పాండెంట్స్ పైన I.P. పిటిషన్ శ్రీయుత కోర్టులో దాఖలు చేసి ఉన్నాడు. ఇందు విషయమై రెస్పాండెంట్లకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న ఎడల ది 4-03- 2024 ఉదయం 10:30 గంటలకు స్వయముగా గాని వకీలు ద్వారా గాని పై కోర్టు నందు హాజరయి వారికి మనవి చేసుకోవలసినది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : **4-03-2024**

ఇట్లు

వాది తరపు అడ్వకేటు,

K.Ravi,

Advocate,Bapatla.

ప్రజాశక్తి
మంగళవారం 20 ఫిబ్రవరి 2024

పేదల సంక్షేమమే ధ్యేయం : మంత్రి

ప్రజాశక్తి-శింగరాయకొండ

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పురపాలక,పట్టణాభివద్ధి శాఖ మంత్రి, వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. ముఖమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు స్థానిక వైసిపి కార్యాలయంలో సోమవారం పంపిణీ చేశారు. మొత్తం 34 మందికి రూ.38.99 లక్షల చెక్కులు అందజేశారు. కొండపి మండలంలో 6 మందికి రూ.7.98 లక్షలు, మర్రిపూడి మండలంలో 6 మందికి రూ.6.10 లక్షలు, పొన్నలూరు మండలంలో నలుగురికి రూ.3.68 లక్షలు, శింగరాయకొండ మండలంలో 7 మందికి రూ.4.77 లక్షలు, టంగుటూరు మండలంలో ఇద్దరికి రూ.3.70 లక్షలు, జరుగుమల్లి మండలంలో 8 మందికి రూ.12.11 లక్షలు, కందుకూరులో ఒక్కరికి రూ.70 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేనప్పటికీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి, టంగుటూరు మండల అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి , పొన్నలూరు మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి ,జరుగుమల్లి మండల అధ్యక్షుడు బత్తిన మదన్ మనోహర్, జడ్‌పిటిసి సభ్యులు బెజవాడ వెంకటేశ్వర్లు , శ్రీశైలం దేవస్థానం డైరెక్టర్ తన్నీరు ధర్మరాజు , వైసిపి నాయకులు యన్నాబత్తిన వెంకటేశ్వర్లు , జెసిఎస్ మండల కన్వీనర్లు తన్నీరు సుబ్బారావు చింతపల్లి హరిబాబు, రమంచంద్రరావు, వెంకటాద్రిరెడ్డి , ఎంపిపిలు పటాపంజుల కొటేశ్వరమ్మ కట్టా శోభారాణి మాచేపల్లి నాగయ్య , సొసైటీ చైర్మన్ వెంకట్రావు , ముళ్ళపూడి సత్యనారాయణ , రాయి పేర్రాజు , యనమల మాధవి , రాష్ట్ర మహిళా కార్యదర్శి రాపూరి ప్రభావతి, డాక్టర్ యన్నాబత్తిన కార్తీక్, సలీం బాషా, కరీం, సుల్తాన్ బాషా, రమణారెడ్డి, సోమిశెట్టి సురేష్, నౌషద్, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సహాయనిధి చెక్కులు అందజేస్తున్న మంత్రి సురేష్

సమస్యల పరిష్కారానికి కృషి : బూచేపల్లి

ప్రజాశక్తి- దొనకొండ

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సోమవారం దొనకొండలో పర్యటించారు. తొలుత వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలలతో వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దొనకొండలోని ఒబ్బాపురం ఎస్‌సి కాలనీలో రూ.10 లక్షల జడ్‌పి నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్డును జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ప్రారంభించారు.అనంతరం నాలుగు రోడ్ల కూడలి వద్ద నుంచి దొనకొండలోని అన్ని వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ దొనకొండలో అవసరమైన అన్నీ ప్రాంతాల్లో జడ్‌పి నిధులతో సిమెంట్‌రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. బూచేపల్లి కుటుంబంను దొనకొండ ప్రజలు ఎప్పుడు ఆదరిస్తుంటారని, త్వరలో జరగనున్న ఎన్నికల్లో తమ కుమారుడు శివప్రసాద్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, ఎంపిపి బొరిగొర్ల ఉషామురళీ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డును ప్రారంభిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

భూమి ఇప్పించాలని వినతి

ప్రజాశక్తి-చీమకుర్తి

పెత్తందారుల ఆధీనంలో ఉన్న పేదల, దళితుల భూములను తిరిగి వారికే ఇప్పించాలని కోరుతూ మువ్వావారిపాలెం దళితులు, పేదలు సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దారుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ 47 ఏళ్ల క్రితం కుటుంబ నియంత్రణ చేయించుకున్న 14 మంది దళితులు, పేదలకు 1977లో గోనుగుంట రెవెన్యూలో 1089 సర్వే నంబర్‌లో 50 సెంట్ల నుంచి ఎకరా చొప్పున అప్పటి ప్రభుత్వం భూములు పంపిణీ చేసినట్లు తెలిపారు. అప్పటి నుంచి కౌలు పేరుతో ఆ భూములు సాగు చేస్తున్న పెత్తందారులను పేదలు అడిగినపుడు తులమో, ఫలమో ఇస్తూ వస్తున్నారన్నారు. ఇప్పుడు ఆ కౌలుదారులే మరొకరికి కౌలుకు ఇచ్చి ఆ భూమి మీది కాదనని చెబుతున్నారు. రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకుని పేదలు, దళితులకు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.ప్రభాకర్, ఆర్.సుబ్బారావు, వై. శేషమ్మ, అంకమరావు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారుకు బాధితుల వినతి

వైసిపి నాయకుడు మృతి

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండల శానంపూడి అరుంధతి నగర్‌కు చెందిన వైసిపి నాయకుడు రావినూతల సింగయ్య సోమవారం మృతి చెందాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న శానంపూడి గ్రామ వైసిపి మాజీ కన్వీనర్ మాదాల శంకర్ శింగయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మట్టి ఖర్చుల నిమిత్తం మృతుడి కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. వైసిపి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. నివాళులర్పించిన వారిలో ఆదిపోగు దత్తు, రావినూతల అంకయ్య, ప్రతాప్, శ్రీను, రావినూతల శ్రీను, వైసిపి నాయకులు ఉన్నారు.

నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు

పాస్టర్లకు అండగా సిఎం : విశాల్

ప్రజాశక్తి-కొండపి

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాస్టర్లకు అండగా ఉంటారని, అదేవిధంగా రాష్ట్ర పురపాలక మంత్రి, వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అందుబాటులో ఉండి పాస్టర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని మంత్రి సురేష్ తనయుడు ఆదిమూలపు విశాల్ తెలిపారు. స్థానిక పొదిలి రోడ్డులోని చర్చిలో నియోజకవర్గ పరిధిలోని పాస్టర్లతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో మంత్రి సురేష్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పాస్టర్లకు ఏ సమస్య వచ్చినా వెంటనే పలికే వ్యక్తి సురేష్ అని తెలిపారు. పాస్టర్ల అందరూ సురేష్‌కు మద్దతు తెలపాలన్నారు. పాస్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. నియోజక పరిధిలోని పాస్టర్లు అందరూ సురేష్ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పాస్టర్ కమిటీ ప్రతినిధులు ఇండ్ల కోటేశ్వరరావు, ఎం.అశోక్, రమేష్, సాంబశివరావు, కాలేబు, పాస్టర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆదిమూలపు విశాల్

వృద్ధురాలు మృతి

ప్రజావక్తి-చెరుకుపల్లి

రోడ్డు దాటుతున్న సమయంలో ఆర్‌టిసి బస్సు ఢీకొనడంతో ఓ వృద్ధురాలు మృతిచెంది. ఈ ఘటన చెరుకుపల్లి ఐలాండ్ సెంటర్ వద్ద సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. చెరుకుపల్లి కస్తూరివారిపేటకు చెందిన తాళ్లపల్లి సుశీల (65) అనే వద్ధురాలు చెరుకుపల్లి ఐలాండ్ సెంటర్ వద్ద రోడ్డు దాటుతుంది.అదే సమయంలో రేపల్లె నుంచి గుంటూరు వెళు తున్న ఆర్‌టిసి బస్సు ఢీకొంది. దీంతో సుశీలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మతి చెందింది. చెరుకుపల్లి ఎస్ఐ వై.సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడికి గాయాలు

ప్రజాశక్తి- మద్దిపాడు

ముందు వెళ్తున్న లారీ డ్రైవర్ సడన్‌గా బేక్‌లు వేయడంతో వెనుక బైకు ఢీకొన్న ఘటనలో ఓ యువకుడికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని గ్రోత్ సెంటర్ వద్ద జాతీయ రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ కథనం ప్రకారం... ప్రకారం పంగులూరు మండలం జాగర్లమూడి వారి పాలెంకు చెందిన జక్కుల రమేష్ బైకుపై ఒంగోలు నుంచి తన స్వగ్రామానికి వస్తున్నాడు. గ్రోత్ సెంటర్ హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్దకు వచ్చేసరికి ముందు వెళ్తున్న లారీ డ్రైవర్ సడన్‌గా బ్రేక్‌లు వేశాడు. దీంతో వెనుకే వస్తున్న రమేష్ బైకును అదుపు చేయలేక లారీని ఢీకొన్నాడు. దీంతో ఆయనకు గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థినికి గాయాలు

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు

మరుగుదొడి గోడ కూలిన ఘటనలో ఓ విద్యార్థినికి గాయాలయ్యాయి. ఈ ఘటన నాగులుప్పలపాడు ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో సోమవారం చోటు చేసుకుంది. ఈ ఘటన పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న ఇస్తర్ల లిఖిత గాయపడింది. ఈ ఘటనలో లిఖిత కాలుకు తీవ్ర గాయమైంది సమాచారం అందుకున్న తల్లిదండ్రులు హుటాహుటిన ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

విద్యార్థిని అదృశ్యం పై కేసు నమోదు

ప్రజాశక్తి-కొండపి

ఓ విద్యార్థిని అదృశ్యమైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ నాగరాజు కథనం ప్రకారం... మండల పరిధిలోని కె.ఉప్పలపాడు గ్రామానికి చెందిన గంగోలి స్రవంతి అనే యువతి తల్లిదండ్రులు హైదరాబాదులో బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. స్రవంతి హైదరాబాదులో డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతోంది. ఈనెల12న కె.ఉప్పలపాడులోని నాయనమ్మ చంద్రమ్మ దగ్గరకు వచ్చింది. గత రెండు రోజుల నుంచి కనిపించలేదు. దీంతో బంధువులు స్రవంతి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయినప్పకీ ఆమె ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో స్రవంతి నారాయణమ్మ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. నారాయణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగరాజు తెలిపాడు.

బంగారు ఆభరణాలు చోరీ

ప్రజాశక్తి-అద్దంకి

గుర్తుతెలియని వ్యక్తులు ఓ ఉద్యోగి ఇంటి తాళం పగులగొట్టి 50 సవర్ల బంగారు ఆభరణాలు, లక్ష రూపాయల నగదును అహరించారు. ఈ ఘటన అద్దంకి పట్టణంలోని న్యూఎస్‌బిఐ కాలనీలో సోమవారం చోటు చేసుకుంది. బాధితుడి కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లారు. వారు వచ్చేసరికి గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి ఇంటిలోని బంగారు ఆభరణాలు, నగదును అహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేదల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు

ప్రజాశక్తి - రేపల్లె

ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించిందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. పట్టణంలో రూ.1.11 కోట్లతో నూతనంగా నిర్మించిన పీహెచ్‌సీ భవన సముదాయాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. అనారోగ్యంతో చికిత్స పొందలేని పేదల వైద్యానికి ఆరోగ్యశ్రీ పథకాన్ని డాక్టర్ వైఎస్ఆర్ ప్రవేశపెట్టారని, ఆయన బాటలోనే ఆయన తనయుడు ప్రస్తుత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు మరింత చేరువ చేశారని అన్నారు. రూ.1000లు దాటి చికిత్స చేయించుకునే అనేక వ్యాధులకు ఆరోగ్యశ్రీ పథకం వర్తించేలా పథకాన్ని సవరించారని అన్నారు. ఏపీ, తెలంగాణాలో కాకుండా పక్క రాష్ట్రాల్లోని కార్పొరేట్

పీహెచ్‌సీ భవనం ప్రారంభిస్తున్న మోపిదేవి వెంకటరమణ

వైద్యశాలల్లో సైతం ఆరోగ్యశ్రీ వైద్యం పొందేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. 104, 108 వాహనాలను అత్యాధునిక సదుపాయాలతో రూపుదిద్దారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతినిత్యం వైద్యసేవలు అందేలా ఫ్యామిలీ డాక్టర్ సేవలను ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నారని అన్నారు. పిహెచ్‌సి పరిధిలోని డాక్టర్‌లు ఇంటింటికి పర్యటించి ప్రజలకు కావాల్సిన వైద్యసేవలు అందిస్తున్నారని అన్నారు. గతంలో వైద్యం కోసం పట్టణాలకు పరుగులు తీయాల్సి ఉండేదని అన్నారు. నేడు పిహెచ్‌సిల్లో 24గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా ఇరువురు వైద్యులను నియమించారని అన్నారు. వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. విలేజ్ క్లినిక్ నుండి బోధనాస్పత్రి వరకు అన్ని స్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు, వైసిపి ఇంచార్జ్ డాక్టర్ గణేష్, వైసిపి పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్మన్ కట్ట మంగసుబ్బారావు, మెడికల్ ఆఫీసర్ సుధాకర్ పాల్గొన్నారు.

సమావేశంలో టిడిపి ఇంచార్జి కొండయ్య

జగన్ మాటలన్నీ అబద్ధాలే..

ప్రజాశక్తి - చీరాల

సిద్ధం సభల్లో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చెప్పేవన్నీ అబద్ధాలేనని టీడీపీ ఇంచార్జ్ మద్దులూరి మాలకొండయ్య అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అవినీతి, అక్రమాలు, హత్యా రాజకీయాలతో రాష్ట్రాన్ని రావణ కష్టంగా మార్చారని ఆరోపించారు. ఫ్యాను రెక్కలు విరిసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బూటకపు ప్రసంగాలతో అబద్ధాల అంకెలు వల్లెవేస్తున్నారని ఆరోపించారు. దమ్ముంటే వైసీపీ చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. ఓటమి భయంతో 77మందిని మడత పెట్టారని, మిగిలిన వాళ్ళను 50రోజుల్లో జనం మడత పెడతారని అన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు కౌత్రపు జనార్ధన్, గంజి పురుషోత్తం, బొగ్గుల పార్థసారథి, గజవల్లి శ్రీనివాసరావు, శ్రీనివాసతేజ, రమేష్, సయ్యద్ బాబు, పులిపాటి శేఖర్, శామ్యూల్, రామయ్య, మోహన్ గౌడ్ పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న కరణం బలరామకృష్ణమూర్తి

బల్లికురవలో కరణం పర్యటన

ప్రజాశక్తి- బల్లికురవ రూరల్

చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి బల్లికురవ గ్రామంలో సోమవారం పర్యటించారు. టిడిపి మాజీ మండల అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య భార్య అనురాధ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా లక్ష్మయ్య నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్థానికంగా ఉన్న టిడిపి నేతలు పలువురు కరణం పట్ల చంద్రబాబు బాధ్యత రాహిత్యంగా చేసిన వ్యాఖ్యలను ఖండించారు. పార్టీ మారినా కానీ ఎప్పుడైనా ఎవరిని విమర్శించని కరణం పట్ల చంద్రబాబు వ్యాఖ్యలు టిడిపికి చేటు తెస్తుందన్నారు. గ్రామానికి చెందిన చల్లగుండ్ల హరిబాబు నివాసానికి వెళ్లారు. స్థానిక వైసిపి నేతలు చల్లగుండ్ల కోటిస్వామిని అడిగి గ్రామంలో వైసిపి పరిస్థితిని తెలుసుకున్నారు. వైసిపి అభ్యర్థి హనీమిరెడ్డి విజయానికి కార్యకర్తలంతా చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. గ్రామంలోని పలువురినీ పేరు, పేరున పకలరించారు. ఆయన వెంట గొట్టిపాటి కిషోర్ బాబు, చల్లగుండ్ల కోటిస్వామి, నిమ్మల నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, నార్నే తిరుపతి రాయుడు, పెంట్యాల అంజయ్య, పావులూరి వెంకయ్య ఉన్నారు.

ఆటస్థలం కాపాడాలని వినతి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని గుల్లపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన ఆటస్థలం ఆక్రమణలకు గురౌతుందని, ఆక్రమణ దారుల నుండి మైదానం కాపాడాలని పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ మంచాల విజయ్ కిషోర్ బాబు స్పందనలో తహశీల్దారుకు వినతి పత్రం సోమవారం అందజేశారు. పాఠశాలకు చెందిన ఆటస్థలం స్థానిక ఇండియన్ పెట్రోల్ బంకు సమీపంలో ఉండగా ఇటీవల కాలంలో పక్కనే ఉన్న మసీదుకు చెందినవాళ్లు ప్రహరీ గోడను పగలగొట్టి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. తక్షణం ఆక్రమణలను నివారించాలని కోరుతూ కోరారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని తహశీల్దారు బ్రహ్మయ్య తెలిపారు.

వినతి పత్రం ఇస్తున్న కమిటీ చైర్మన్

సెయింట్ ఆన్స్ వాలీబాల్ జట్టు విజయం

ప్రజాశక్తి - వేటపాలెం

ఒంగోలు బోస్ ద్విస్ ఫెస్ట్ వాలీబాల్ పోటీల్లో సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కాలేజీ వాలీబాల్ జట్టు విన్నర్స్‌గా నిలిచినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. గ్రామీణ విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన సాంకేతిక విద్య అందిస్తున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో బిటెక్‌లో 9 స్పెషలైజేషన్స్ అందజేస్తున్నట్లు తెలిపారు. ఎంబిఎ, ఎంసిఎ, ఎంటెక్ వంటి ఉన్నత విద్యా కోర్సులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఒంగోలు క్విస్ ఇంజనీరింగ్ కాలేజీ ఇంటర్ స్టేట్ వాలీబాల్ పోటీల్లో తమ కళాశాల జట్టు విన్నర్స్‌గా గెలుపొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం వేణుగోపాలరావు తెలిపారు. పోటీల్లో ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల నుండి 30కళాశాలల జట్లు పోటీపడగా ఫైనల్ పోటీలో విజయవాడ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల జట్టుపై తమ జట్టు విన్నర్స్‌గా

విద్యార్థులను అభినందిస్తున్న వనమ రామకృష్ణ

నిలచినట్లు కళాశాల పిడి అన్నం శ్రీనివాసరావు తెలిపారు. జట్టులో అర్ రమణ, ఎం రేవంత్, మణి, వెంకట మణి కుమార్, కె వెంకటశివారెడ్డి, ఆర్ విష్ణు బాబు, ఎస్ తాతాజ్, జి సాయికృష్ణ, కె ఆండ్రూస్, జి వెంకట రమణ తేజా రెడ్డి, కె సాయి కుమార్, కె సన్ని, ఎం మణికంఠలు పాల్గొన్నట్లు తెలిపారు. విజేతలను కళాశాల మేనేజరు ఆర్‌వి రమణమూర్తి, సిబ్బంది అభినందించారు.

ఎమ్మెల్యే రఘుపతిపై ఎంఎల్‌సి అన్నం ఆగ్రహం

ప్రజాశక్తి - బాపట్ల

ఎంఎల్ఎ కోన రఘుపతిపై తాను చేసిన ఆరోపణలకు సమాధానం ఇవ్వలేకపోయారని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ధ్వజమెత్తారు. తన కార్యాలయంలో ఆయన విలేకరులతో సోమవారం మాట్లాడారు. నియోజక వర్గంలో భారీ స్థాయిలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యే రఘుపతి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తాను చేసిన ఆరోపణలకు వివరణ ఇవ్వ లేనందున తన ఆరోపణలు నిజమని భావించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రఘుపతిని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తండ్రి పేరు చెప్పుకుని రాజకీయాలు చేస్తున్న రఘుపతిపై అనేక విమర్శలు చేశారు. చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ము కునే రకాన్ని కాదని అన్నారు. బహిరంగంగా గంజాయి విక్రయాలతో హత్యలు జరుగుతుంటే నిలువరించలేక పోయారని అన్నారు. ఇసుక తవ్వకాలతో రూ.కోట్లు దోచు కున్నారని అన్నారు. తాను చేసిన ఆరోపణలపై సమాధానం చెప్పకుండా తండ్రి గొప్పవాడని చెప్పుకొస్తున్నారని, దమ్ము, ధైర్యం ఉంటే ఇండిపెండెంట్ తనపై పోటీ చేయాలని సవాల్ చేశారు. ఆయన తండ్రి కోన ప్రభాకరరావు 1983లో, కోన రఘుపతి 2009లో ఓట మి చూడలేదాని ప్రశ్నించారు. 1983 ఓటమి

మాట్లాడుతున్న అన్నం సతీష్ ప్రభాకర్

తర్వాత 20ఏళ్ల పారిపోయిన చరిత్ర రఘుపతిదని అన్నారు. పోరాటం చేయడం తన రక్తంలోనే ఉందని, తాను రెండు సార్లు ఓటమి చెందినప్పటికీ ఎక్కడికి పారిపోలేదనే విష యాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. తాము స్థాపించిన పరిశ్రమ ద్వారా 3వేల ఉపాధికి కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎంఎల్ఎకి రాజకీయం అంటే లాభపక్షతో చేసే వ్యాపాం˘మని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.కోట్ల అవినీతికి పాల్పడిన ఘనత కోనకే దక్కిందని అన్నారు. దేశ చరిత్రలో మూడేళ్ళలో మూడు చోట్ల బదిలీ అయ్యి చివరికి బర్తరఫ్ అయిన గవర్నర్‌గా రఘుపతి తండ్రి కోన ప్రభాకరరావు ఖ్యాతిగడించారని అన్నారు. ప్రజలే ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలుసుకోవాలని అన్నారు.

హరికృష్ణ దంపతులకు ఘన సన్మానం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు పచారు హరికృష్ణ వినూత్న రీతిలో బోధన పద్ధతులు అవలంబిస్తూ రాష్ట్ర, జాతీయ, ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును పొందటమే కాక అనేక అవార్డులను గెలుపొందారు. గ్లోబల్ టీచింగ్ అవార్డ్స్‌లో ప్రపంచ స్థాయిలో 50మందిలో ఒకరుగా నిలబడి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు గాంచిన హరికృష్ణ దంపతులను రేపల్లె రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రామకృష్ణ విద్యాలయంలో ఒకేషనల్ అవార్డును అందజేసి దంపతులకు సోమవారం ఘన సత్కారం చేశారు. క్లబ్ గవర్నర్ బూసిరెడ్డి శంకరరెడ్డి చేతుల మీదగా అవార్డు

హరికృష్ణ దంపతులను సన్మానిస్తున్న సభ్యులు

అందుకున్నారు. హరికృష్ణను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాదాల మోహన్లాల్, సక్సేనా పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

మండలంలోని గంగవరంలో ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించి టిడిపి కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, కొండేపి ఎమ్మెల్యే డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వాళ్లు మాట్లాడుతూ ఎన్ఇఆర్ రాజకీయాల్లో సంచలనం సృష్టించారని అన్నారు. ఎన్‌టిఆర్ స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో అరాచక వైసిపి ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో మార్పు తీసుకొచ్చిన మహెూన్నత తెలుగు శిఖరం ఎన్టీఆర్ అని కొనియాడారు. పార్టీ పెట్టిన 9నెలల్లో అధికారంలోకి వచ్చిన నాయకుడిగా అరుదైన గౌరవం పొందారని అన్నారు. కొంతమందికే పరిమితమై ఉన్న రాజకీయాలను ఎన్‌టిఆర్ సామాన్యులకు దగ్గర చేశారని అన్నారు. పరిపాలన సంస్కరణలు తెచ్చి ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేశారని అన్నారు. రూ.2లకు కిలో బియ్యం ఇచ్చి పేదలకు రెండు పూటలా కడుపునింపారని అన్నారు. మహిళలకు ఆస్థి హక్కు కల్పించారని అన్నారు. 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్సే జగన్‌కు చివరి చాన్స్ అన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న పద్మశాలీయులు

అన్నసత్రం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - వేమూరు

అమర్తలూరు మండలం గోవాడలోని బాల కోటేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో మార్కండేయ పద్మశాలియ అన్న సత్రంకు సంబంధించిన లావాదేవీలతో కూడిన క్యాలెండర్‌ను పద్మశాలియ సంఘాల ప్రతినిధులు సోమవారం ఆవిష్కరించారు. ఎన్నో ఏళ్లుగా గోవాడలో మహాశివరాత్రి తిరునాళ్లకు వచ్చే భక్తులకు అన్నదానం చేపడుతూ ఉంటామని, దీనికిగాను నిర్వహణ నిమిత్తం దాతల నుండి వచ్చే విరాళాలు, చేసిన ఖర్చు, జమలకు సంబంధించిన అన్ని రకాల వివరాలతో ప్రతి ఏటా క్యాలెండర్ రూపంలో ముద్రించి శివరాత్రి పండుగ సందర్భంగా బహిర్గతం చేస్తున్నట్లు నిర్వాహకులు మాచర్ల నాగరాజు, దీపాల శివప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలియ సంఘీయులు వామనపల్లి కోటేశ్వరరావు, పులిమి డోలా శివకుమార్ పాల్గొన్నారు.

నియమాలు పాటిస్తే ప్రమాదాల నివారణ

- కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ - ముగిసిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రతి వ్యక్తీ సామాజిక బాధ్యతతో భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటిస్తే.. రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక ఉపరవాణా కమిషనర్ 35వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2024 ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నెల రోజుల పాటు జరిగిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా స్కూల్స్, కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆర్టీసి డ్రైవర్లు, ప్రైవేట్ వాహన డ్రైవర్లకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నెల రోజులుగా 35వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారన్నారు. జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కల్పించడం, ఆయా వర్గాల ప్రజల నుండి సూచనలు, సలహాలు స్వీకరించామన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో జిల్లాలో గణనీయంగా రహదారుల ప్రమాదాలను నివారించినట్లు ఆయన తెలిపారు. అదనపు ఎస్‌పి శ్రీధర్‌రావు మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ పెట్టుకోవడం, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్ లేకుండా వాహనాన్ని నడపడం వంటి జాగ్రత్తలు తీసుకోవడంతో రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌ను అరికడితే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ఉప రవాణా కమిషనర్ ఆర్.సుశీల మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు 2024, జనవరి 20వ తేదీ నుండి ఈ నెల 19వ తేదీ వరకు 35వ జాతీయ రహదారుల భద్రత మాసోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించామన్నారు. మాసోత్సవాల సందర్భంగా రోజూ వారీగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. అన్ని వర్గాల ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన నిబంధనలను తెలియజేశామన్నారు. సమావేశంలో ట్రాఫిక్ డిఎస్‌పి శ్రీనివాసరావు, రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.భగవాన్‌నాయక్, ఆర్అండ్‌బి ఎస్ఈ దేవానందం, నేషనల్ హైవే ఆపరేషన్ మేనేజర్ ఆనంద్ సింగ్ ప్రసంగించారు. కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, సిబ్బంది, జిల్లా లారీ ఒనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంజిబాబు, వివిధ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యాల ప్రతినిధులు, వివిధ కళాశాలలకు చెందిన ప్రతినిధులు, డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడండి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. సిఐటియు ప్రకాశం జిల్లా ముఖ్య కార్యకర్తల శిక్షణా తరగతులు ఒంగోలులోని సిఐటియు కార్యాలయంలో ఈ నెల 18, 19 తేదీలలో జరిగాయి. 18న ఉదయం 'హిందుత్వ శక్తులు..ప్రతిఘటన పద్ధతులు' అనే క్లాసును సిఐటియు ప్రకాశం జిల్లా మాజీ కార్యదర్శి వై.సిద్ధయ్య బోధించారు. సాయంత్రం పూట 'సంస్కరణలు.. కార్మికులపై ప్రభావం, కార్మికుల కర్తవ్యం' అనే క్లాసును సిఐటియు మాజీ ఉపాధ్యక్షులు పూనాటి ఆంజనేయులు బోధించారు. 19న ఉదయం 'సిఐటియు పని పద్ధతులు..యూనియన్ల నిర్మాణం 'అనే క్లాసును సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి అజయ్‌కుమార్ బోధించారు. ఈ క్లాసులకు జిల్లా నలుమూలల నుంచి మండల అధ్యక్ష, కార్యదర్శులు, రంగాల అధ్యక్ష, కార్యదర్శులు హాజరయ్యారు. క్లాసులకు గంటెనపల్లి శ్రీనివాసులు ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు. పి.రూబెన్స్ విప్లవగీతాలు ఆలపించారు. క్లాసులకు నిర్వాహకులుగా సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాలం సుబ్బారావు, ఎం రమేష్, జివి కొండారెడ్డి, పి కల్పన, టి మహేష్ వ్యవహరించారు. రాబోయే కాలంలో ఉద్యోగ, కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడాలని టీచర్లు బోధించారు. దేశంలో మోడీ ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందని, యం.వి. యాక్ట్, వ్యవసాయ నల్లచట్టాలు, విద్యుత్ చట్టం, నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకు వచ్చి నిరంకుశ పాలన కొనసాగుస్తోందని, ఈ విధానాలు ఉద్యోగులు, కార్మికులు, ప్రజలకు నష్టదాయకంగా ఉన్నాయని, ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని వక్తలు పిలుపునిచ్చారు.

క్లాస్ బోధిస్తున్న నాయకులు

వైసీపీకి మళ్లీ పట్టం కట్టండి

ఇంటింటి ప్రచారంలో బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

వచ్చే ఎన్నికల్లో వైసీపీకి మళ్లీ పట్టం కడితేనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి కొనసాగుతాయని జిల్లాపరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గ ఇన్‌ ఛార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. దర్శిలోని 19వ వార్డులో పుచ్చలమిట్టలో జరిగిన 'మన దర్శి-మన శివన్న' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బూచేపల్లి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత దళారీ వ్యవస్థ లేకుండా చేసిన ప్రభుత్వం వైసీపీ అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి పాలనను చేరువ చేశారన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు క్రేన్‌తో గజమాల వేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, కార్పొరేషన్ డైరక్టర్లు కుమ్మిత అంజిరెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, అంజిరెడ్డి, నాయకులు కర్నా భాస్కర్, వెంకటేశ్వరెడ్డి, అంజిరెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ చైర్మన్ మిల్లర్ బుజ్జి, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

బూచేపల్లిని గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

ఆర్థిక సాయం అందజేస్తున్న ఎస్ఐ

హోంగార్డుకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చీమకుర్తి

కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న హెూంగార్డు దుడ్డు కుమారికి బల్లికురవ ఎస్ఐ నాగశివారెడ్డి ఆర్థికసాయం అందజేశారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో గత పదేళ్లు గా హెూంగార్డుగా పనిచేస్తున్న దుడ్డు కుమారి కేన్సర్‌తో బాధపడుతోంది. గతంలో స్థానిక పోలీసుస్టేషన్‌లో ఎస్ఐగా పనిచేసి, ప్రస్తుతం బల్లికురవ ఎస్ఐగా పనిచేస్తున్న నాగశివారెడ్డి కుమారి విషయం తెలుసుకొని స్పందించారు. సోమవారం ఆయన కుమారి ఇంటికి వెళ్లి కుమారిని పరామర్శించి, వైద్య ఖర్చులకు రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కుమారి కుటుంబసభ్యులు ఎస్ఐ నాగశివారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

21న మాతృభాషా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని ఈ నెల 21న సాయంత్రం 5 గంటలకు స్థానిక హౌసింగ్ బోర్డులోని నరసం కార్యాలయ ఆవరణలో మాతభాషా దినోత్సవ వేడుకలు జరుప నున్నట్లు నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు సింహాద్రి జ్యోతిర్మయి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా ప్రముఖులైన మిడసల మల్లికార్జున రావు, కోవెలకుంట్ల బాల కోటయ్య, కృష్ణవేణి పరాంకుశంలకు సత్కారంతో పాటు కవి సమ్మేళనం వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. పట్టణంలోని కవులు, కళాకారులు, సాహిత్య సంస్థల ప్రతినిధులు, సాహిత్యాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని, సభను విజయవంతం చేయాలని కోరారు.

సిఐటియు అనుబంధ సంఘాలకు రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

జిల్లాలోని గిద్దలూరు, కొత్తపట్నం మండలాలలో 200మందితో సిఐటియు అనుబంధ సంఘాల ఏర్పాటుకు రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు తెలిపారు. ఈతముక్కల, మడనూరులో అంబేద్కర్ ఆటో యూనియన్, గిద్దలూరులో స్కూల్ బస్ డ్రైవర్స్ యూనియన్ ఏర్పాటుకు ఒంగోలు డిసిఎల్ అధికారులు రిజిస్ట్రేషన్ పూర్తి చేశారని పేర్కొన్నారు. కార్మికులను ఐక్యం చేసి వారి సమస్యలపై పోరాడేందుకు యూనియన్లు కృషి చేస్తాయని ఈసందర్భంగా శ్రీనివాసులు పేర్కొన్నారు.

విద్యార్థులు ఒత్తిడిని జయించాలి

ప్రజాశక్తి-దర్శి

విద్యార్థులు ఒత్తిడిని జయిస్తేనే ఉన్నతస్థితికి చేరుకుంటారని మార్గదర్శి ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాంభూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలుర విద్యాలయంలో పది, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు మార్గదర్శిని మానటరింగ్ జిల్లా పర్యవేక్షకులు రాంభూపాల్‌రెడ్డి ప్రత్యేకంగా విద్యార్థులకు సలహాలు, సూచనలు అందించారు. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బాలినేని

విశ్వేశ్వరయ్య విగ్రహం ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

వెల్‌ఫేర్ అసోసియేషన్ ఆఫ్ లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్, ఒంగోలు వారి ఆధ్వర్యంలో స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలోని పార్కులో నెలకొల్పిన భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహాన్ని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సోమవారం రాత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటి మేయర్ వేమూరి బుజ్జి, వైసిపి నగర అధ్యక్షులు కటారి శంకర్, రాష్ట్ర ఎల్‌టిపిల సంఘం వైస్ ప్రెసిడెంట్ నాగులారపు సుందరరాజు, పలువురు లైసెన్స్‌డ్ ఇంజినీర్లు, టెక్నికల్ పర్సన్లు పాల్గొన్నారు.

ప్రచార కరపత్రాలు అందజేస్తున్న బిఎన్.విజయ్‌కుమార్

వచ్చేది టిడిపి-జనసేన ప్రభుత్వమే..

మాజీ ఎమ్మెల్యే బిఎన్.విజయ్‌కుమార్

ప్రజాశక్తి-చీమకుర్తి

వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి.. వచ్చేది టిడిపి-జనసేన ప్రభుత్వమేనని సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి చీమకుర్తి పట్టణంలో జరిగిన బాబు ష్యూరిటీ.. భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలూ సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. వైసిపి పాలనతో ప్రజలు విసుగెత్తి ఉన్నారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఇచ్చే సంక్షేమ పథకాల గురించి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు మన్నం ప్రసాదరావు, కాట్రగడ్డ రమణయ్య, ఉన్నం సుబ్బారావు, గొల్లపూడి సుబ్బారావు, యడ్లపల్లి రామబ్రహ్మం, పూనాటి వెంకటరావు, అడకా స్వాములు, శేషయ్య పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న బాలినేని

ఆర్చి నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

స్థానిక మంగమూరు డొంక రైతు బజార్ వద్ద రోడ్డుకు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు రోడ్డుగా నామకరణం చేసి, ఆర్చి ఏర్పాటు చేయడానికి స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం రంగరాయుడు చెరువు ఎదురుగా ఉన్న రోడ్డుకు భారతరత్న, మాజీ ప్రధాని పివి నరసింహారావు రోడ్డుగా నామకరణం చేసి, అక్కడ పివి నరసింహారావు విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అనంతరం కొత్తపేట ధీరజ్ హాస్పటల్ వద్ద బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆబ్ధిక విభాగ భవనానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, కార్పొరేటర్లు ఆదిపూడి గిరిజా శంకర శాండిల్యా, నీలంరాజు సరోజా, బ్రాహ్మణ సేవాసమితి నాయకులు మద్దులూరి హరి ప్రేమ్‌నాథ్, జ్వాలాపతి పాల్గొన్నారు.

కౌన్సిలర్లు సహకరించాలి

నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య

ప్రజాశక్తి-దర్శి

దర్శి పట్టణంలో సమస్యలు పరిష్కారం కోసం కౌన్సిలర్లు సహకరించాలని దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సమావేశం చైర్మన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ కొన్ని సూచనలు, సలహాలు ఇస్తూ అవసరమైన చోట రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్‌లు గర్నెపూడి స్టీవెన్, తలారి కోటయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని రాజంపల్లి ప్రాథమిక హైస్కూల్‌లో బహుజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 40 మంది విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు నాగభూషణం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల బాధ్యులు కోటేశ్వరావు, ఇట్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధం

ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - అద్దంకి

వచ్చే ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిచేందుకు జనం కసితో సిద్ధంగా ఉన్నారని ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. సిద్ధం సభల్లో జగన్ చెప్పే మాటలన్నీ శుద్ధ అబద్ధాలని అన్నారు. ఎవరిది అభివృద్ధి పాలనో, ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసుని అన్నారు. బూటకపు ప్రసంగాలు కాకుంటా అభివృద్ధిపై వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలని అన్నారు. ఎవరి పాలన స్వర్ణయుగమో, ఎవరి పాలన రాతి యుగమో తేల్చేద్దామని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై చర్చించేందుకు వైసీపీ నాయకులు సిద్ధమా అని ప్రశ్నించారు. జగన్ సిద్ధం అని సభలు పెట్టి అశుద్ధం చెపుతున్నాడని ఆరోపించారు. 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్సే జగన్‌కు రాజకీయంగా చివరి చాన్స్ అని చెప్పారు. ఓటమి భయంతో బదిలీలు అంటూ 77మందిని జగన్ మడతపెట్టాడని అన్నారు. మిగిలిన వాళ్లను 50రోజుల్లో జనం మడత పెడతారని అన్నారు. రూ.10 ఇచ్చి రూ.100 దోచిన జగన్

ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

సంక్షేమ గురించి చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ గ్రామానికెళ్లినా గడిచిన ఐదేళ్లలో విధ్వంసమే కనిపిస్తుందని అన్నారు. రూ.వందల కోట్లు ఖర్చు చేస్తూ అధికార దుర్విని యోగంతో సిద్ధం అని సభలు పెడుతు న్నారని అన్నారు. దేశంలో అత్యంత ధనిక సిఎంగా మారిన జగన్‌కు పేదల జీవితాల గురించి మాట్లాడే అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. అన్ని వర్గాలను మోసం చేసి జగన్ సామాజిక ద్రోహం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లో ప్రయాణికులను ఇబ్బంది పెట్టి ఆర్టిసి, స్కూల్ బస్సులను లాక్కొని జనాన్ని బలవంతంగా రాప్తాడు సభకు తరలించిన మాట వాస్తవం కాదాని ప్రశ్నించారు. నిజంగా సభ సక్సెస్ అయితే జగన్‌రెడ్డి రౌడీ గ్యాంగ్ ఫ్రస్టేషన్‌తో మీడియా ప్రతినిధులపై దాడులు ఎందుకు చేశారని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలు నిజమైన పెత్తందారు జగన్‌కు 5కోట్ల మంది ప్రజలకు మధ్య యుద్ధమని అన్నారు. టీడీపీ తెచ్చిన 120సంక్షేమ పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేశారని అన్నారు. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు రూ.లక్ష కోట్లను దారి మళ్లించి ద్రోహం చేశారని అన్నారు. చంద్రబాబు పేరు చెబితే దళితులకు ఇచ్చిన సబ్ ప్లాన్ నిధులు, ఇన్నోవా కార్లు, నిరుద్యోగ భృతి, 1.50 లక్షల టీచర్ పోస్టులు, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, పసుపు కుంకుమ, చంద్రన్న బీమా, అమరావతి, రూ.16లక్షల కోట్ల పెట్టుబడులు, 10లక్షల ఉద్యోగాలు, పోలవరం గుర్తుకు వస్తాయని అన్నారు. జగన్‌రెడ్డి పేరు చెబితే బాబాయిపై గొడ్డలి వేటు, కోడికత్తి శీను, ప్రభుత్వ టెర్రరిజం, క్విడ్ ప్రోకో, ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియా, అధిక ధరలు, పన్నులు, ఛార్జీల పెంపు, అప్పులు, బాదుడు, మోసాలు, దొంగ ఓట్లు, హింసా రాజకీయాలు గుర్తుకువస్తాయని అన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను రివర్స్ చేసి, రైతుల సబ్సిడీల నిలిపివేసిన జగన్‌కు రాయలసీమలో సభ పెట్టే అర్హతే లేదని పేర్కొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న మోపిదేవి, డాక్టర్ గణేష్

సీఎం సహాయనిధి పేదలకు వరం

ప్రజాశక్తి - రేపల్లె

పేద ప్రజల ఆరోగ్య అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు అన్నారు. తన నివాసంలోని కార్యాలయంలో బాధితులకు సిఎం సహాయనిధి చెక్కు అందజేశారు. నిజాంపట్నం మండలం దిండి గ్రామానికి చెందిన నర్రా గోపికృష్ణ అనారోగ్యరీత్యా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించుకునే చికిత్స నిమిత్తం రూ.5లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే సంక్షేమ పాలన అందిస్తున్న ఏకైక సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని అన్నారు. రానున్న ఎన్నికల్లో సిఎం జగన్‌కు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు, వైసిపి ఇంచార్జ్ డాక్టర్ ఈపూరు గణేష్, దిండి పంచాయితీ ప్రెసిడెంట్ రాంబాబు పాల్గొన్నారు.

అనుమతి తీసుకోవాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

ఎస్ఐ నాగశ్రీను

మండలంలోని గ్రామాల్లో రోడ్ల ప్రక్కన ఇళ్లలో నివాసం ఉండేవాళ్లు అదే గ్రామంలో ఇతర ప్రాంతాల్లో ఉండే వారు తమ ఇళ్లలో జరిగే పెళ్లి, ఫక్షన్లు, పండుగలు, చావు కార్యక్రమాలప్పుడు సంబంధిత అధికారుల వద్ద ముందస్తు అనుమతి తీసుకోకుండా రోడ్లు, రాకపోకలను అడ్డంకి కలిగిస్తున్నారని ఎస్ఐ వి నాగశ్రీను అన్నారు. ఇకపై అనుమతి తీసుకోకుండా రోడ్లను బ్లాక్ చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వంటవారు, టెంట్ హౌస్ వాళ్ళు ఇంటి వారు అనుమతి తీసుకున్నది లేనిది అడిగి ఏర్పాటు చేయాలని సూచించారు. లేనియడల వారిపై కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

సమీక్ష సమావేశంలో ఆర్‌డిఒ హేలాషారోన్

సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి - రేపల్లె

మహా శివరాత్రి పండుగ సందర్భంగా మార్చి 8న జరుగుతున్న తిరునాళ్లకు హాజరయ్యే భక్తులకు అధికారులు సమన్వయంతో పనిచేసి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆర్‌డిఒ హేలా షారోన్ అధికారులకు సూచించారు. అమర్తులూరు మండలం గోవాడ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బాల కోటేశ్వరస్వామి మహాశివరాత్రి తిరునాళ్ల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 8, 9, 10తేదీల్లో జరిగే తిరునాళ్లకు వచ్చే భక్తులకు అసౌకర్యం లేకుండా దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతున్నందున అవాంచనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

25న మైనారిటీ ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - పర్చూరు

ఈనెల 25న పర్చూరులో జరిగే ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలని టిడిపి నేతలు కోరారు. షేక్ జమాలుద్దీన్, షేక్ అబ్దుల్ రజాక్, షేక్ రసూల్, షేక్ ఖాసిం, అబ్దుల్ కలాం ఆజాద్, ఎఎంసి మాజీ చైర్మన్ చిట్టినేని రామకృష్ణ, అగ్నిగుండాల కృష్ణ, నాయకులు సుభాని, హుస్సేన్, జానీ పాల్గొన్నారు.

అంజుమన్ కమిటీ ఎన్నిక

అధ్యక్ష, కార్యదర్శులు రహీంజానీ, అబ్దుల్‌కరీం

ప్రజాశక్తి - బాపట్ల

అధ్యక్షులు అబ్దుల్ రహీం జానీ, కార్యదర్శి అబ్దుల్ కరీం

అంజుమన్ ఇస్లామియా కమిటీకి ఉత్కంఠ భరితంగా ఆదివారం జరిగిన ఎన్నికల్లో నూతన అధ్యక్షులుగా షేక్ అబ్దుల్ రహీం జానీ, కార్యదర్శిగా షేక్ అబ్దుల్ కరీం ఎన్నికయ్యారు. బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించిన ఎన్నికల ఓట్ల లెక్కింపు ఆదివారం అర్ధరాత్రి వరకు కొనసాగింది. ఎన్నికల ఫలితాలను ఎన్నికల అధికారి వి సత్యనారాయణ ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా షేక్ బాజివలి, సంయుక్త కార్యదర్శిగా మహమ్మద్ రఫీ, కోశాధికారిగా షేక్ మీరా సాహెబ్, కార్యవర్గ సభ్యులుగా అబ్దుల్ సత్తార్, షేక్ మౌలాలి, షేక్ ఆదం, షేక్ ఖాసిం, షేక్ ఖాదర్ బాష, అబ్దుల్ ముజీర్ ఎన్నికైనట్లు తెలిపారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు డిఎస్పి వెంకటేశులు, సిఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

జర్నలిస్టుపై దాడి అమానుషం

మార్టూరు సిఐకి వినతి పత్రం ఇస్తున్న జర్నలిస్టులు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

నిజాలను నిర్భయంగా వెలికితీసే జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మార్టూరు, యద్దనపూడి జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు నల్లపనేని రామారావు, ఉపాధ్యక్షులు కుడారి రాజకుమార్, షేక్ మహమ్మద్ షఫీ డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం జరిగిన వైసిపి బహిరంగ సభ ప్రాంగణంలో ఒక ఛానల్ ఫోటోగ్రాఫర్‌పై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలని కోరుతూ సిఐ ఎస్‌వి రాజశేఖరరెడ్డికి వినతి పత్రం సోమవారం అందజేశారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రసంగిస్తున్న సభలో వేలాదిమంది పోలీసులు, ప్రభుత్వ నిఘా సంస్థల సమక్షంలో ఫోటో జర్నలిస్టుపై విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపర్చటం దారుణమని అన్నారు. జర్నలిస్టులపై దాడి చేసిన వారికి 5ఏళ్ల కఠిన శిక్ష విధిస్తామని ఇటీవల సుప్రీంకోర్టు ఒక కేసులో ప్రకటించి నప్పటికీ ఇలాంటి ఘటన జరగడం తీవ్రమైన పరిణామమని పేర్కొన్నారు. దాడిని ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలని కోరారు. ఈ విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్తానని సిఐ రాజశేఖరరెడ్డి తెలిపారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారు అందె శివశ్రీనుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పత్రికా జర్నలిస్టులు జొన్నాదుల శ్రీనివాసరావు, కొల్లా శ్రీనివాసరావు, గడ్డం మస్తాన్ వలి, పుట్టా అయ్యన్న, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు దాసం బాల భాస్కర్, అనీల్, బొల్లాపల్లి బెంజిమెన్, విజయ్ పాల్గొన్నారు.

చీరాల : అనంతపురం జిల్లా రాప్తాడులో సీఎం సిద్ధం సభలో ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడిని ఖండిస్తూ జర్నలిస్టులు యూనియన్లకు అతీతంగా పట్టణంల ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి సిపిఎం, టిడిపి, జనసేన, ప్రజా సంఘాల నాయకులు మద్దతుగా పాల్గొన్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి ర్యాలీ ప్రారంభించారు. సిపిఎం నాయకులు పి కొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదిలా పనిచేస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయటం సిగ్గుమాలిన చర్యని అన్నారు. టిడిపి ఇన్చార్జి కొండయ్య తనయుడు గౌరీ అమర్నాథ్ మాట్లాడుతు వాస్తావాలను వెలికితీసే జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. జర్నలిస్టులపై ఇలాంటి దాడులు పునరావతం కాకుండా తక్షణమే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం లేనివాళ్లే మీడియాపై దాడులకు పాల్పడతారని అన్నారు. నియంతృత్వ పోకడలకు ఇలాంటి దాడులు నిదర్శనమని అన్నారు. మీడియాపై దాడులు, నిర్బంధం ప్రయోగించిన అనేక ప్రభుత్వాలు చరిత్రలో కనుమరుగయ్యాయని గుర్తు చేశారు. అనంతరం తహశీల్దారుకు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి ఎన్ బాబురావు, ఎం వసంతరావు, టిడిపి నాయకులు గజవల్లి శ్రీను, రజిని, ప్రజా వేదిక అధ్యక్షులు గుమ్మడి ఏసురత్నం, జనసేన నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, పాలవలసల శ్రీను జర్నలిస్టులు పాల్గొన్నారు.

చీరాల తహసీల్దార్ కార్యాలయం వద్ద జర్నలిస్టుల ధర్నా

శిలాఫలకంపై సర్పంచి పేరు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - మార్టూరు రూరల్



సర్పంచి పేరుతో శిలాఫలకం

'సచివాలయ ప్రారంభోత్సవంలో కులవివక్ష' శీర్షికన ఈ నెల 16న ప్రజాశక్తి ఇచ్చిన కథనానికి చీరాల మాజీ ఎంఎల్ఎ, వైసిపి మాజీ ఇంచార్జి ఆమంచి కృష్ణ మోహన్ 2గ్రామాలకు చెందిన సర్పంచుల పేర్లు శిలాఫలకంలో ఎందుకు వెయ్యలేదని అధికారులను మందలించడంతో మార్టూరు ఎంపిడిఓ గోరికపుడి నితిన్ స్పందించారు. సిబ్బందితో వెంటనే శిలాఫలకంలో తాటివారిపాలెం సర్పంచ్ చిలివేరి సుబ్బారావు పేరుని చెక్కించి సోమవారం మీడియాకు విడుదల చేశారు. తన పేరుని ప్రోటోకాల్ ప్రకారం అధికారులు శిలాఫలకంపై వేయించడం పట్ల తాటివారిపాలెం సర్పంచ్ సుబ్బారావు హర్షం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ ప్రాధాన్యతను వెలుగులోకి తెచ్చిన ప్రజాశక్తికి ధన్యవాదాలు తెలిపారు.

ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డిని సత్కరిస్తున్న సిబ్బంది

ఎంపిడిఒగా శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - పర్చూరు

గుంటూరు జిల్లా నకిరేకల్లు ఎంపిడిఒగా విధులు నిర్వహించుచున్న బి శ్రీనివాసరెడ్డి బదిలీపై పర్చూరు ఎంపిడిఒగా వచ్చారు. ఆయన సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఆయనను కార్యాలయ సిబ్బంది పరిచయం చేసుకుని సత్కరించారు.

స్పందన వినతులు పరిష్కరించాలి

ప్రజాశక్తి -రేపల్లె

ఆర్‌డిఒ హేలా షారోన్

స్పందనలో వచ్చిన అర్జీలను త్వరిత గతిన పరిష్కరించాలని ఆర్‌డిఒ హేలా షారోన్ అధికారులను ఆదేశించారు. తన పరిధిలో సోమవారం స్పందనలో 7అర్జీలు అందాయని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించే గొప్ప వేదిక స్పందన అన్నారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు వెంటనే పంపించినట్లు తెలిపారు. అధికారులు చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

సిమెంట్ బస్తాల గోల్‌మాల్‌పై ఫిర్యాదు

తహశీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న మహమ్మద్ ఫిరోజ్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక సచివాలయం2 నిర్మాణానికి ప్రభుత్వం నుండి మంజూరైన 543 సిమెంట్ బస్తాలు దోచేశారని, దానిని విచారించాలని కోరుతూ స్పందనలో తహశీల్దారుకు మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఫిరోజ్ (సలీం) సోమవారం వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చిన తర్వాత అప్పటికే నిర్మించి ఉన్న పంచాయతీ భవనాన్ని సచివాలయం1 గాను, సచివాలయం టుకు పిహెచ్‌సి సమీపంలో శంకుస్థాపన చేశారు. ఆ ప్రాంతంలో కొన్ని సాంకేతిక లోపాలు నెలకొనడంతో శంకుస్థాపన చేసినప్పటికీ నిర్మాణం వదిలేసి విశలేశ్వర నగర్ కాలనీలోని కమ్యూనల్ స్థలంలో సచివాలయ భవనాన్ని నిర్మించేందుకు అధికారులు స్థలాన్ని కేటాయించారు. దీంతో ప్రభుత్వం నుండి భవన నిర్మాణానికి 543సిమెంట్ బస్తాలను రెండేళ్ల క్రితం మంజూరు చేసింది. ఆ సిమెంట్ బస్తాలను భవన నిర్మాణం చేపట్టదలుచుకున్న జడ్పిటిసి స్వాధీనపరచుకొని తన వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకున్నాడనే ఆరోపణలు చేశారు. ఆ సమయంలో భవనం నిర్మించాలనుకున్న స్థలం వర్షాలు కారణంగా నీరు నిలబడి ఉండటంతో పనులు చేపట్టలేదు. వర్షాలు తగ్గి భూమి అనుకూలించినప్పటికీ నిర్మాణం చేపట్టేందుకు అప్పటికే మంజూరైన సిమెంటు బస్తాలను నిర్వాహకులు ఇతర అవసరాలకు వాడటంతో సిమెంట్ అందుబాటులో లేకపోవటమే కాక నిర్మాణాన్ని కూడా ఇప్పటి వరకు చేపట్టలేదు. దీంతో ఈ విషయంపై అనేకమార్లు మండల పరిషత్తు సమావేశంలో పాలకవర్గ సభ్యులు ప్రశ్నిస్తూ వచ్చారు. కానీ సంబంధిత అధికారుల నుండి ఎలాంటి సమాధానం లేకపోగా ఇప్పటివరకు దుర్వినియోగమైన 543 సిమెంట్ బస్తాలపై ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని పేర్కొన్నారు. ఈ విషయంపై మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున దృష్టికి కూడా తీసుకువెళ్లినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోయింది. మండల స్థాయిలో అధికార పార్టీకి చెందిన ప్రధాన నాయకులుగా ఉన్న వీరు సచివాలయ భవనాన్ని నిర్మించకపోగా మంజూరైన సిమెంటు బస్తాలను కూడా దోచుకున్నారని ఆరోపించారు. దీనిపై అధికారులు సైతం నోరు మెదపక పోవడం పట్ల ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సలీం స్పందన పిటిషన్‌లో కోరారు.

అద్దె భవనంలో సచివాలయం

అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరిస్తున్న కార్యకర్తలు

అంబేద్కర్ చిత్రపటం బహూకరణ

ప్రజాశక్తి - వేమూరు

కొల్లూరు మండలం అనంతపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికుటి అశోక్ బాబును కూచిపూడిలోని ఆయన నివాసంలో కలిశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఆయనకు బహూకరించారు. అనంతవరం గ్రామం నుండి కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనను కలిసి గ్రామంలోని సమస్యలు వివరించారు. తక్షణ పరిష్కార సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట సతీమణి లక్ష్మి, అశోక్ బాబు కుమారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సమావేశంలో ఎఒ కాశీవిశ్వనాథం

రైతులు ఈకెవైసీ చేయించుకోవాలి

ప్రజాశక్తి - వేటపాలెం

పీఎం కిసాన్ ఈ - కెవైసీ క్యాంపెయిన్ ఈనెల 12నుండి 21వరకు నిర్వహిస్తున్నట్లు ఎఒ కాశీవిశ్వనాద్ తెలిపారు. మండలంలోని అక్కయ్యపాలెం ఆర్‌బికెలో ఇకెవైసి క్యాంపెయిన్ నిర్వహించినట్లు తెలిపారు. ఇకెవైసి చేయకపోతే పిఎం కిసాన్ డబ్బులు జమ పడవని చెప్పారు. మండలంలో 58మంది ఇంకా పిఎం కిసాన్ కెవైసీ పెండింగ్ ఉన్నారని తెలిపారు. ఈ క్రాఫ్ బుకింగ్ 15నుండి 19వరకు పొడిగించినట్లు తెలిపారు. 22వరకు ఈ క్రాప్ ఈకేవైసీ చేయించుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రాప్ యాప్ వచ్చేవరకు రైతు భరోసా కేంద్రాల్లో చేస్తారని అన్నారు. మండలంలో 825మంది రైతులు ఈ క్రాఫ్ట్ నమోదు చేసుకున్నారని చెప్పారు. 2641 ఎకరాలు పంట నమోదు చేయగా అందులో వరి 238, మినుము 1557, వేరుశనగ 486, మొక్కజొన్న 120, కూరగాయలు 200 ఎకరాల్లో నమోదు చేశారని తెలిపారు. వీరిలో 706 మంది ఇ-కేవైసీ చేయించుకున్నారని తెలిపారు. 2333 ఎకరాలు ఇ-కెవైసీ పూర్తయిందని, మిగిలిన రైతులందరూ త్వరగా ఈ కెవైసీ చేయించు కోవాలని సూచించారు. విఎఎ యు స్వాతి, రామారావు, శివ పాల్గొన్నారు.

సినీ రచయిత వెంకట్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - కర్లపాలెం

కోన వెంకట్ పుట్టినరోజు వేడుకలు

ప్రముఖ సినీ రచయిత, నిర్మాత కోన వెంకట్ పుట్టినరోజు వేడుకలు స్థానిక వైసిపి కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వైసిపి మండల అధ్యక్షులు ఏడుకొండల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారామరెడ్డి మాట్లాడుతూ సినీ రంగంలో తనదైన ముద్ర వేసుకున్న కోన వెంకట్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. తన పంచ్ డైలాగులతో సినిమాకి, సినీ పరిశ్రమకే కొత్త ట్రెండ్ సెట్ చేసిన కోన వెంకట్ భవిష్యత్తులో ఎన్నో గొప్ప చిత్రాలు తీసి అలరించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వనజ, ఉపాధ్యక్షులు సుబ్బారావు, బుల్లయ్య, జిల్లా కార్యదర్శి పరమానంద కుమార్, కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరెడ్డి, బెనర్జీ, సినీ నటుడు జయభరత్ రెడ్డి, సర్పంచులు శ్రీనివాసరెడ్డి, ఆదాము, అంకమ్మ పాల్గొన్నారు.

బాధితులకు ఉద్యోగాలు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కలెక్టర్‌తో దళిత నేత నీలం నాగేంద్రం

హత్య, అత్యాచారం కేసుల్లో బాధితులైన ఎస్‌సి, ఎస్‌టిలకు రిలీఫ్, ఉద్యోగాల ను వెంటనే ఇవ్వాలని కలెక్టర్ దినేష్‌కుమార్‌ను దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు కోరారు. కలెక్టర్‌తో ఆయన సోమవారం మాట్లాడారు. 3నెలల్లో బాధితులకు ఇవ్వాల్సిన రిలీఫ్, ఉద్యోగాలు ఏళ్ల గడుస్తున్నా ఇవ్వకపోవడం దారుణమన్నారు. 2021లో కోడూరు శాంతి హత్య కేసులో ఇంతవరకూ రిలీఫ్, ఉద్యోగం మంజూరు చేయలేదన్నారు. పోస్టుమార్టం ఆధారంగా హత్య అని నిర్ధారించుకున్నా రిలీఫ్, ఎంప్లాయిమెంట్ మంజూరు చేసి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సి ఉందన్నారు. వారసులు ఎవరు, హత్య ఎలా జరిగింది. వంటి ప్రశ్నలతో కొర్రీలపై కొర్రీలు వేస్తూ కోడూరి శాంతి హత్య కేసులో కాలయాపన చేశారన్నారు. ఆమె మైనర్ కుమారుడు తన పెద్దమ్మ యశోద సంరక్షణలో పేదరికాన్ని అనుభవిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. 2022 జనవరిలో పేర్నమిట్ట గ్రామంలో పెత్తందార్ల చేతిలో దారుణ హత్యకు గురైన చింతగుంట్ల జీవన్ కేసులో పోలీసులు వైసిపి నాయకుల అండ ఉన్న నిందితులను అరెస్టు చేయకుండా అన్యాయం చేశారన్నారు. నేరస్తుల్ని పట్టుకోలేమని పోలీసులు కేసును అన్ డిటెక్టెడ్‌గా ప్రకటించారన్నారు. అన్ డిటెక్టెడ్ కేసులకు రిలీఫ్, ఉద్యోగాలు ఇవ్వాలని ఉన్న జీవోను తాను కలెక్టరేట్ అధికారులకు ఇచ్చానన్నారు. అయినప్పటికీ జీవన్ హత్య కేసులోనూ హతుడి భార్యకు రిలీఫ్, ఉద్యోగం ఇవ్వలేదన్నారు. దర్శి పట్టణంలో పెత్తం దారీ మహిళ బహిరంగంగా చెప్పుతో కొట్టి, అవమానించడంతో ఆత్మహత్యకు పాల్పడిన కోట పేరయ్య బలవన్మరణం కేసులో మృతుడు పేరయ్య భార్య సునీతకు రిలీఫ్ ఇచ్చే ఫైలు అధికారుల కనికరం లేక 5ఏళ్లుగా కలెక్టరేట్‌లో ఉందన్నారు. బేస్తవారిపేట పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా పనిచేస్తూ కుమారుడి ప్రేమ వివాహం చేసుకున్నాడని అమ్మాయి తరపు పెత్తందార్లు ఇంటికి వచ్చి అవమానించడంతో కలత చెంది బలవన్మరణానికి పాల్పడిన సత్తెనపల్లి సాలమ్మ కేసులోనూ రిలీఫ్, ఉద్యోగం మంజూరు చేయలేదన్నారు. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రభుత్వాన్ని రూ.5కోట్ల నిధులు కోరుతూ ఫైల్ పెట్టాలని డిమాండ్ చేశారు. స్పందించిన కలెక్టర్ ఉద్యోగాల ఫైళ్లను తనకు పంపాలని డిఆర్‌ఓ శ్రీలతను ఆదేశించారు. నాగేంద్ర వెంట దారా అంజయ్య, బంకా చిరంజీవి ఉన్నారు.

83 మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్న సిఐ శ్రీకాంత్

పరిమితికి మించి మద్యాన్ని తీసుకెళుతున్న ఇద్దరు వ్యక్తుల నుంచి 83మద్యం బాటిళ్లను ఒంగోలు రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. గుంతకల్ రైల్వే డిజిపి ఎస్‌పి చౌడేశ్వరి ఉత్తర్వుల మేరకు తనిఖీలలో భాగంగా రప్తి సాగర్ ఎక్స్‌ప్రెస్‌లో ఉత్తర ప్రదేశ్ గోరఖ్‌పూర్‌లో ఆర్మీలో పనిచేసే పయ్యావుల రాంబాబు, తన బావమరిది మక్కే సురేష్ బాబు వివిధ మిలటరీ క్యాంటీన్‌లలో సేకరించిన 83 ఫుల్ బాటిళ్లను సొంత ఊరైన చేబ్రోలు మండలం వడ్డమూరు గ్రామానికి తీసుకెళుతున్నారని రైల్వే సిఐ ఎన్ శ్రీకాంత్ అన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తాను, సిబ్బంది ఎస్సై సిహెచ్ కొండయ్య, కానిస్టేబుళ్ల వై శ్రీనివాసరావు, బి శ్రీనివాసరావు, షేక్ జాన్ బాషా సహాయంతో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితున్ని నెల్లూరు కోర్టు రిమాండ్ పంపామన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శిస్తున్న రైతులు

ప్రకృతి వ్యవసాయ స్టాల్ ఏర్పాటు

ప్రజాశక్తి - యద్దనపూడి

ప్రకృతి వ్యవసాయ వీక్లీ స్టాల్ సోమవారం ఏర్పాటు చేశారు. డిఆర్‌పి ఎపిఎం మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పతుల వల్ల మన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. కార్యక్రమంలో డిఆర్‌పి సీసీ మహేష్, జయరామిరెడ్డి, విఎఎలు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో ఎల్2లు కోటి బాబు, వెంకటరత్నం, అనూష పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ కూలర్ బహూకరణ అందిస్తున్న దృశ్యం

పాఠశాలకు కూలర్ బహుకరణ

ప్రజాశక్తి - అద్దంకి

బొమ్మనంపాడు జెడ్‌పి ఉన్నత పాఠశాల నందు విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేసి, ఉద్యోగ విరమణ పొందిన శృంగారపు నాగేశ్వరరావు రూ.14వేల విలువైన వాటర్ కూలర్‌ను పాఠశాల హెచ్‌ఎం సిహెచ్‌వి శ్రీనివాసమూర్తికి అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోవి శ్రీనివాసరావు, దామా నాగేశ్వరరావు, పొత్తూరి వెంకటరావు, కురుగంటి హనుమంతరావు పాల్గొన్నారు.

కూరగాయల విక్రయిస్తున్న డ్వాక్రా మహిళలు

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఆకులు, అలముల కషాయాలతో తయారు చేసిన ఎరువులు, పురుగు మందులతో పండించిన కూరగాయలు ఆరోగ్యవంతంగా ఉంటాయని ప్రకృతి వ్యవసాయ శాఖలోని ఎంటి బాల సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై సాగు చేసి పండించిన కూరగాయలను సోమవారం విక్రయించారు. ప్రస్తుతం రసాయన ఎరువులు, పురుగు మందులతో పండించే కూరగాయలు, పంటలతో అనేక రకాల వ్యాధులు వస్తాయని అన్నారు. ఇలాంటి పరిస్థితిలో ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటలు ఎంతో ఆరోగ్య వంతంగా ఉంటాయని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయంపై ద్రుష్టి సారించాలని సూచించారు.

ఇంకొల్లు తహశీల్దార్‌గా ప్రమీల

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

తహశీల్దారు ప్రమీల

ఇంకొల్లు నూతన తహశీల్దారుగా ప్రమీల సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన పి బ్రహ్మయ్య వినుకొండ తహశీల్దారుగా బదిలీపై వెళ్లారు. నగరం తహశీల్దారుగా పని చేస్తున్న ప్రమీల ఇంకొల్లుకు బదిలీ అయ్యారు.

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

అధికారులకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా స్థాయి కమిటీ సమావేశం సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగింది. ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి ఒకటో తేదీ నుంచి 20వ తేదీ వరకు జిల్లాలో కొనసాగుతాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 35 పరీక్షా కేంద్రాలను నియమించామని, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు 9,090 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 10,763 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. మొత్తంగా జిల్లా నుంచి 19,853 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని చెప్పారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు 400 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 450 మంది ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్లుగా నియమించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను రెండు, కస్టోడియన్స్, సిట్టింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేయాలన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఆ సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ సెంటర్లు మూత వేయించాలని, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్ష సమయానికి తగినట్టుగా ఆర్టీసీ బస్సులు నడపాలన్నారు. కేంద్రాల వద్ద విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ప్రాథమిక వైద్య కిట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. పరీక్షల కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద నిరంతరం బందోబస్తు ఉండేలా చూడాలన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు.

సమావేశంలో అదనపు ఎస్పీ పి.మహేష్, ఇంటర్మీడియట్ ఆర్ ఐ ఓ పి.యర్రయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణ, డిపిఓ రవికుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఎస్ విజయమ్మ, ఆర్టీసీ ఆర్ఎం వి కష్ణారెడ్డి, కలెక్టరేట్ ఏవో కష్ణకాంత్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ఆన్‌లైన్‌కు

మరో వారం రోజులు గడువు

ఐపిఆర్ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్ రెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వివిధ కారణాలతో ఇళ్లస్థలాలకు దరఖాస్తు చేసుకోని అర్హులైన జర్నలిస్టులకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు మరో వారం రోజుల గడువు కేటాయిస్తున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 19 నుండి 26 వరకు అర్హులైన జర్నలిస్టుల నుండి వెబ్‌సైట్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటికే జనవరి 6 వరకు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకోని వారికి, నమోదు చేసుకున్నప్పటికీ సబ్మిట్ కొట్టని వారికి ఆయా జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాల విజ్ఞప్తి మేరకు ఈ అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు.రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ అక్రిడిటేషన్ కార్డు కలిగిన అర్హులైన జర్నలిస్టులకు హౌసింగ్ స్కీమ్‌లో ఇంటి స్థలాలను అందించేందుకు ఇప్పటికే ప్రభుత్వం జీవో నంబర్ 535ను జారీ చేసిందని గుర్తుచేశారు. సంబంధిత జీవోలో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా వివిధ కారణాలతో దరఖాస్తు చేసుకోని అర్హులైన జర్నలిస్టులు ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకుండా మిగిలిపోయి ఉంటే వారంతా డబ్లుడబ్ల్యుడబ్లు.ఐపిఆర్.ఏపి.జిఒవి.ఇన్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈనెల 26 నిర్ణీత గడువులోగా తమ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. తద్వారా ప్రభుత్వం అందించే ఇళ్ల స్థలాలను ప్రతి ఒక్క జర్నలిస్టు పొందాలని తెలిపారు. ప్రస్తుతం దరఖాస్తు చేసుకునే జర్నలిస్టుల దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ స్పష్టం చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ సంతప్తస్థాయిలో ఇళ్లస్థలం కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కతనిశ్చయంతో ఉందని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ల పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

రిజిస్ట్రేషన్‌లను పరిశీలిస్తున్న బాలినేని

ఒంగోలు నగరంలోని పలు సచివాలయాల్లో జరుగుతున్న జగనన్న కాలనీల ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్‌ల పక్రియను స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సోమవారం పరిశీలించారు. ఇందిరమ్మ కాలనీ, గోపాలనగరం, బలరాం కాలనీ సచివాలయాలను సందర్శించి అక్కడ ఇళ్ల స్థలాల లబ్ధిదారులతో మాట్లాడారు. రిజిస్ట్రేషన్‌ల కార్యక్రమాలను స్వయంగా పరిశీలించారు. సచివాలయాలకు రిజిస్ట్రేషన్‌ల కోసం వచ్చే లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా రిజిస్ట్రేషన్‌లు చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఎమ్మెల్యే వెంట మేయర్ గంగాడ సుజాత, పలువురు కార్పొరేటర్లు ఉన్నారు.

స్పందన అర్జీలు పెండింగ్‌లో ఉండనీయొద్దు

అధికారులకు కలెక్టర్ రంజిత్‌బాషా ఆదేశం

సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వస్తున్న అర్జీలు పెండింగ్ లో ఉండరాదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. స్పందన కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు మా సమస్యలు పరిష్కరించాలని అర్జీల ద్వారా కలెక్టర్ ను కోరారు. తన పరిధిలోని వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చూపగా, మిగిలిన వాటిని పరిశీలన, విచారించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు.

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లో గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. నమోదైన అర్జీలు పెండింగ్‌లో ఉండరాదని హెచ్చరించారు. బాపట్ల ఆర్డిఓ పరిధిలో 6 అర్జీలు, పంచాయితీ శాఖలో మూడు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. మిగిలిన శాఖలో అర్జీలు పెండింగ్ లో లేకుండా చూసుకోవాలని అధికారులకు మార్గం చేశారు. ఎన్నికల విధుల నిర్వహణలో జిల్లా నోడల్ అధికారుల బాధ్యత చాలా కీలకమన్నారు. ఎవరికి కేటాయించిన బాధ్యతలు వారు సమర్థంగా నిర్వర్తించాలన్నారు. ఎలాంటి పొరపచ్చాలు రాకుండా సమన్వయంతో అధికారులు పనిచేయాలని తెలిపారు. మార్చి మూడో తేదీన పల్స్ పోలియో కార్యక్రమం ఉన్నందున ప్రజలకు విస్తతస్థాయిలో అధికారులు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అమత్ సరోవర్, మినీ అమత్ సరోవర్ పనులు వేగంగా చేపట్టాలన్నారు. జిల్లా అధికారులు మండలాలలో పర్యటించే సమయంలో అమత్ సరోవర్ పనులు విధిగా పరిశీలించాలని ఆయన సూచించారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న నిరుపేదలకు కనీస భత్యం అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి

ఒంగోలు కలెక్టరేట్: స్పందనలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక దష్టి పెట్టి సహేతుకంగా పరిష్కరించాలని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో 'స్పందన', 'డయల్ యువర్ కలెక్టర్' కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో 170కి పైగా అర్జీలు వచ్చాయన్నారు. స్పందనలో వచ్చిన అర్జీలను నిర్దిష్ట వ్యవధిలోగా పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. అర్జీలను పరిష్కరించడంలో ఉన్నత ప్రమాణాలను పాటించాలని ఆయన అధికారులకు దిశా నిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో పరిష్కారం కాని సమస్యలను ఉన్నత స్థాయి అధికారులకు కచ్చితంగా పంపాలన్నారు. ఒకే సమస్యపై ప్రజలను కార్యాలయాల చుట్టూ పదేపదే తిప్పుకోవద్దని అధికారులను ఆయన ఆదేశించారు. అర్జీలను పరిష్కరించలేని పక్షంలో అందుకు గల కారణాలను వారికి అర్థమయ్యేలా వివరించాలని చెప్పారు. కార్యక్రమంలో డిఆర్ఒ ఆర్. శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, మాధురి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'బర్డ్‌ఫ్లూ' భయం లేదు..

- ఎవరూ భయపడొద్దు..
- జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ హనుమంతరావు

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

జిల్లాలో బర్డ్ ఫ్లూ భయం లేదని ఇప్పటి వరకు ఒక్క కేసు కూడా నమోదు కాలేదని జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ యం.హనుమంతరావు తెలిపారు. కోళ్ళకు ముక్కు నుంచి నీరు కారడం, కన్ను గుడ్లు తేలివేయడం, అకస్మాత్తుగా చనిపోవడం, ఆయాస పడడం, తలవాపు, గుంపులో ఉన్నవి ఒక్కసారే చనిపోవడం వంటివి బర్డ్ ఫ్లూ లక్షణాలని చెప్పారు. అకస్మాత్తుగా 10 శాతం గ్రుడ్ల ఉత్పత్తి తగ్గిపోయినా ఈ వ్యాధిగా అనుమానించవచ్చునని, మనదేశంలో కోళ్ళ నుండి మనుషులకు ఈ వ్యాధి సోకుతుందనేందుకు ఎలాంటి ఆధారాలు లేవు. కాబట్టి మనుషులలో ఈ వ్యాధి వ్యాప్తి గురించి భయపడనవసరంలేదన్నారు. జిల్లాలో బర్డ్ ఫ్లూ లక్షణాలు ఎక్కడైనా కనిపిస్తే సమర్థవంతంగా సకాలంలో ఎదుర్కోవడానికి 45 ర్యాపిడ్ రెస్పాన్స్ బందాలను ఇప్పటికే ఏర్పాటు చేశామని తెలిపారు. ఒక్కో బందంలో పశు వైద్యాధికారి, ఇద్దరు పారా వెటర్నరీ సిబ్బంది, ఇద్దరు అసిస్టెంట్ లు ఉంటారు. వీరి వద్ద పూర్తి స్థాయిలో మందులు సిద్ధంగా ఉంచారు. వైద్యసేవలు అందించే బందాలకు పర్సనల్ కిట్లు కూడా సిద్ధం చేయడం జరిగింది. వాణిజ్య పౌల్ట్రీ ఫారం యజమానులు అప్రమత్తంగా ఉండాలని, కోళ్ళకు ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే పశు వైద్య సిబ్బందికి తెలియజేయాలని కోరారు. ఈ మేరకు జిల్లాలో పౌల్ట్రీ ఫారం యజమానులకు సూచనలు చేశామన్నారు. జిల్లాలోని అన్ని వాణిజ్య కోళ్ళ ఫారాలను సందర్శించి వెంటనే నివేదిక సమర్పించవలసినదిగా సిబ్బందిని ఆదేశించినట్లు చెప్పారు. పెరటి కోళ్లలో ఈ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గరలోని పశు వైద్యునికి తెలియపరచాలని రైతులను కోరారు.

హెల్మెట్‌ధారణతో ప్రాణాలకు రక్షణ

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపడం వల్ల ప్రాణానికి రక్షణ ఉంటుందని కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమం కలెక్టరేట్ ఆవరణలో సోమవారం జరిగింది. హెల్మెట్‌పై అవగాహన కల్పిస్తూ ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ పచ్చ జెండా ఊపి.. ప్రారంభించారు. మాసోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ, క్విజ్ పోటీలలో ఆరుగురికి కలెక్టర్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్ సురేష్, ఏపీఎస్ ఆర్టీసీ ఆర్ఎం వి.కష్ణారెడ్డి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు డిబివి.రంగారావు, ఎన్.ప్రసన్న కుమారి, ఎఎంవిఐలు అంకమరావు, బి.కిషోర్, కమిటీ సభ్యులు శ్రీమన్నారాయణ, సాల్మన్, డ్రైవర్లు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

జోడాకుల గెలుపుతోనే

కార్మికుల హక్కులు సాధ్యం

- ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వాసంశెట్టి వెంకట్రావు
- ఐఎల్‌టిడి వద్ద గుర్తింపు ఎన్నికల ప్రచారం

ప్రచారం చేస్తున్న వాసంశెట్టి వెంకటరావు

ప్రజాశక్తి-చీరాల

ఐటీసీ గుర్తింపు ఎన్నికలలో కార్మికులందరూ జోడాకులు గుర్తుకు ఓటు వేసి.. గెలిపించుకుంటేనే కార్మికుల హక్కులు పూర్తి స్థాయిలో అమలుకు సాధ్యమవుతుందని ఐఎల్‌టిడి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వాసంశెట్టి వెంకటరావు అన్నారు. ఈ నెల 20న జరగనున్న ఐటిసి గుర్తింపు ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం స్థానిక ఐటిసి కంపెనీ వద్ద వెంకటరావుతో పాటు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి, ఫెడరేషన్ నాయకులు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటిసి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా సుమారు 500 మందికి పైగా కార్మికులను ఐటీసీ పనిలో నుండి తొలగించిందన్నారు. దీంతో పని భారం మొత్తం ప్రస్తుత కార్మికులపైన పడటంతో వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్మికులందరూ తమ హక్కులను స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నా, అగ్రిమెంట్ పూర్తిస్థాయిలో అమలు కావాలన్నా ఐటిసి గుర్తింపు ఎన్నికల్లో జోడాకుల గుర్తుకి కార్మికులందరూ ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం వసంతరావు, ఎన్ బాబురావు, పి కొండయ్య, ఫెడరేషన్ నాయకులుబోయిన పోతురాజు, గంట సుధీర్, నక్కల సాంబశివరావు, శివరాజు, గోసాల సుధాకర్, లక్ష్మీనారాయణ, పి కాలేశా, పోతురాజు, చింత శ్రీనివాసరావు, కటారి అశోక్, కొండారెడ్డి రాజేష్, కోయ పోతురాజు పాల్గొన్నారు.